వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 23, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






## కేసీఆర్‌ను తిట్టించడానికే
# మీటింగ్ పెట్టించిన దుద్దిళ్ల..!

- కాటారం సమావేశంలో పుట్ట మధు తీవ్ర ఆరోపణలు..
- తెలంగాణ ఉద్యమంలో వ్యతిరేఖిగా ఉన్నా దుద్దిళ్ల...!?
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపణ

4లో



## సమ్మెతో జిల్లాలో నిలిచిన బస్సులు
### డిపోలకే పరిమితమైన బస్సులు

16లో



## మద్దతు ధర దక్కక
## మక్క రైతు
# కుదేల్..

- మక్క రైతుల గోడు వినేదెవ్వరు..?
- పేరుకే కొనుగోలు కేంద్రాలు
- కల్లాల్లోనే మొక్కజొన్నలు
- ప్రారంభించి వదిలేసిన అధికారులు
- ప్రైవేటు వ్యాపారుల చేతిలో దోపిడీ

2లో

మల్లంపల్లి, ప్రభాతవార్త: ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో మొక్కజొన్న (మక్కలు) రైతుల పరిస్థితి రోజురోజుకీ దయనీయంగా మారుతోంది. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరుకే ఉన్నాయిగానీ, వాస్తవానికి కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని రామ చంద్రాపురంలో ప్రధాన కొనుగోలు కేంద్రం, మల్లంపల్లి కేంద్రంలో సబ్‌సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు గణనీయంగా మక్కల కొనుగోళ్లు జరగకపోవడం రైతుల్లో ఆందోళనకు కారణమైంది.కేంద్రాల వద్ద మక్కల రాశులు పేరుకుపోతుండగా, రైతులు రోజుల తరబడి అక్కడే కాపలా కాస్తున్నారు. అయినప్పటికీ కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పురోగతి కనిపించకపోవడంతో రైతులలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని సమాచారం. గన్ని బ్యాగుల కొరత రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని వినికిడి.




# కొనుగోలు కేంద్రాల్లో రైతుల తిప్పలు నిలిచిన కాంటాలు

## రైతన్న ఆవేదన

**వర్ధన్నపేట/ఏప్రిల్ 22 ప్రభాత వార్త**

రుతుపవనాల రాకతో ఆకాశం మేఘావృతమై వర్షం ఎప్పుడు కురుస్తుందో తెలియని పరిస్థితి. కళ్లాల్లో ఆరబోసిన బంగారం వంటి పంటను కాపాడుకోవడానికి రైతన్న తల్లడిల్లుతున్నాడు. కానీ, కొనుగోలు కేంద్రాల్లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. నిర్వాహకుల నిరక్ష్యం, ఉన్నతాధికారుల సమన్వయ లోపం రైతుల పాలిట శాపంగా మారుతోంది.



**నిండిపోయిన మార్కెట్..**

**పక్క ల్యాండ్‌లో డంపింగ్**

కొనుగోలు కేంద్రాల్లో మార్కెట్ సామర్థం దాటిపోవడంతో, మక్కలను నిల్వ చేసేందుకు చోటు లేక నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. వస్తున్న లోడును భరించలేక పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో మక్కాలను (మొక్కజొన్నలను) డంప్ చేయిస్తున్నారు. దీనివల్ల ధాన్యానికి రక్షణ లేకుండా పోతోందని , మట్టి స్థలంలో పోయడంతో వర్షం వస్తే పంట చేతికందదని చేతి కొచ్చిన పంట కొనుగోలు కేంద్రంలో పోస్తే నిర్వహుకులు పరదా పట్టాలు కూడా ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు.

**స్తంభించిన రవాణా..**

**మార్క్‌ఫెడ్ అధికారులు ఎక్కడ.?**

కాంటాలు అయిన బస్తాలు కొండల్లా పేరుకుపోతున్నాయి తప్ప, అవి మిల్లులకు గానీ, గోదాములకు గానీ తరలించడం లేదు. ఈ విషయమై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ప్రశ్నిస్తే.. మార్క్‌ఫెడ్ అధికారులు సరైన సమయంలో స్పందించడం లేదని లారీలను పంపకపోవడంతో రవాణా నిలిచిపోయిందని లోడింగ్ కాకుండా కొత్త కాంటాలు వేయడం తో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాంటాలు వేసిన దాదాపు 15000 వేల బస్తాలు మార్క్ పేడ్ వారు తరలించకపోవడంతో నిల్వ ఉన్నాయని పి.ఏ.సి.ఎస్ అధికారి వెంకటయ్య తెలిపారు.

**నియమాలు తుంగలో**

**రైతు బలరాం నాయక్ ఆవేదన**



సీరియల్ నెంబర్ల ఆధారంగా కాంటాలు జరగాల్సి ఉన్నా, క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని తమకు తెలిసిన వారికి, పలుకుబడి ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బాధిత రైతు భూక్య బలరాం నాయక్ మాట్లాడుతూ.. సీరియల్ నెంబర్ ప్రకారం ఎందుకు కాంటా వేయడం లేదని అడిగితే, బార్దాన్ (గన్నీ బ్యాగులు) లేవని సాకులు చెబుతున్నారు. వాతావరణం మారి వర్షం పడితే మా గతి ఏంటని అడిగితే నిర్వాహకుల పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని రోజుల తరబడి మార్కెట్లో మక్కలు అలాగే ఉన్నాయని తన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే అదనపు లారీలను ఏర్పాటు చేసి రవాణా వేగవంతం చేయాలని, సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులోకి తేవాలని, వర్షం ముప్పు పొంచి ఉన్నందున త్వరిత గతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజాపాలనతో సంక్షేమానికి మరింత బలం

## -ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

**మరిపెడ,ఏప్రిల్22,ప్రభాతవార్త:**

ప్రజాపాలన-పట్టణ ప్రగతి 99రోజుల కార్యక్రమంతో సంక్షేమానికి మరింత బలం చేకూరినట్లుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మరిపెడ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షోత్సవాల కార్యక్రమానికి హాజరైన రామచంద్రునాయక్



మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు కృషిచేయాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో భాగంగా అంగన్వాడి కేంద్రాల బలోపేతినికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడి సిబ్బందికి నూతన సెల్‌ఫోన్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక బారాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, తహాశీల్దారు కృష్ణవేణి, ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, సీడిపివో ఎల్లమ్మ, సూపర్‌వైజర్ ఉష, ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, వసతిగృహాల మరమ్మత్తులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**

వర్షాకాలానికి ముందే అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరమ్మతులు చేయాల్సిన పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ, మహాత్మ జ్యోతిబాపూలే, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తులకు సంబంధించి ప్రతిపాదనలు అందజేయాలని ఆయన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 31 పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్ల పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని పాఠశాలలో వందశాతం మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా పునరుద్ధరణ పనులను మే 10 వరకు పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులకు అగ్రిమెంట్ పూర్తి చేసి పనులు



ప్రారంభించాలన్నారు. టెండర్ పూర్తి అయిన పనులను తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న ఖివెల్ఫేర్ వీక్ఖి సందర్భంగా అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో సంబంధిత శాఖల సంక్షేమ అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. సూచించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ హాస్టళ్లను అధికారులు సందర్శించి హాస్టల్ భవనాలు మరియు విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందే విధంగా చూడాలన్నారు. ఏప్రిల్ 23న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థుల పురోగతి గురించి చర్చించడం, తల్లిదండ్రులను మాట్లాడించడం మరియు వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం చేయాలన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులను సన్మానించాలని తెలిపారు ఏప్రిల్ 24 తేదీన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, ఏప్రిల్ 25 తేదీన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించి క్రీడలు, కళలు, హస్తకళలు, సంగీతం, డిజిటల్ లెర్నింగ్ మరియు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగహన కల్పించాలన్నారు. ఏప్రిల్ 26 తేదీన బడిబాట / హాస్టల్ బాట కార్యక్రమం నిర్వహించాలని, దీనిలో భాగంగా పాఠశాలలో ఖాళీలను గుర్తించడం ప్రత్యేక డ్రైవ్ పెట్టి విద్యార్థులను గుర్తించాలని వెల్ఫేర్ వీక్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమ రిపోర్టులు పంపాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, పీఆర్, గిరిజన, టీడబ్లుఐడిసి ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్ సునీత, ఎంపిడివో సురేందర్, ఎంపివో సుభాష్ చంద్రబోస్ సర్పంచ్ విజయ, ప్రిన్సిపల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## మద్దతు ధర దక్కక

# మక్క రైతు కుదేల్..

**మక్క రైతుల గోడు వినేదెవ్వరు..?**

**పేరుకే కొనుగోలు కేంద్రాలు**

**కల్లాల్లోనే మొక్కజొన్నలు**

**ప్రారంభించి వదిలేసిన అధికారులు**

**ప్రైవేటు వ్యాపారుల చేతిలో దోపిడీ**

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో మొక్కజొన్న (మక్కలు) రైతుల పరిస్థితి రోజురోజుకీ దయనీయంగా మారుతోంది. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరుకే ఉన్నాయిగానీ, వాస్తవానికి కొనుగోళ్లు జరగకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని రామచంద్రాపురంలో ప్రధాన కొనుగోలు కేంద్రం, మల్లంపల్లి కేంద్రంలో సబ్‌సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు గణనీయంగా మక్కల కొనుగోళ్లు జరగకపోవడం రైతుల్లో ఆందోళనకు కారణమైంది. కేంద్రాల వద్ద మక్కల రాశులు పేరుకుపోతుండగా, రైతులు రోజుల తరబడి అక్కడే కాపలా కాస్తున్నారు. అయినప్పటికీ కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పురోగతి కనిపించకపోవడంతో రైతులలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని సమాచారం. గన్ని బ్యాగుల కొరత రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని వినికిడి.

### దళారుల దోపిడీతో.. నష్టాల ముంగిట మక్కరైతులు

ప్రభుత్వం మక్కలకు క్వింటాకు రూ.2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, మద్దతు ధర రైతులకు అందని ద్రాక్షగా మారింది. కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు బలవంతంగా ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అవకాశంగా చూసుకున్న మధ్యదళారులు కేవలం రూ.1750 నుండి 1800 మధ్యే మక్కలు కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. పంటను ఎక్కువ రోజులు నిల్వ ఉంచలేని పరిస్థితి, మరోపక్క అకాలవర్షాల భయం, ఈ రెండింటినీ ఉపయోగించుకుని ప్రైవేటు వ్యాపారులు, దళారులు తక్కువ ధరలకు మక్కలు కొని లాభాలు ఆర్జిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం అధికార వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు.

### వర్షాల ముప్పు.. కళ్ల ముందే పంట నష్టపోతుందనే భయం

ఒకవైపు ఆకాశంలో కమ్ముకుంటున్న మబ్బులు, మరోవైపు అమ్ముడుకాని పంట రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పంట తడిసిపోతే నాణ్యత కోల్పోతుందనే భయం వెంటాడుతోంది. కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ ఎవరిని సంప్రదించాలో, ఎక్కడ నమోదు చేయాలో స్పష్టత లేకపోవడం రైతులను అయోమయంలో పడేస్తోంది. అధికారుల నుంచి సరైన సమాచారం అందకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎవరికి అమ్మాలో తెలియటం లేదు. రైతు తోట.సదయ్య (శ్రీనగర్)



ఎంతో కష్టపడి మొక్కజొన్న పంట పండించాం కానీ ఇప్పుడు అమ్ముకునే పరిస్థితి లేదు. వర్షాల భయం, కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరగకపోవడంతో ఎవరికి అమ్మాలో తెలియక దళారులకు తక్కువ ధరలకు అమ్మాల్సి వస్తోంది. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

### కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు నష్టపోతున్నారు. బైకానీ మహేందర్ యాదవ్, మల్లంపల్లి మండల బిజెపి అధ్యక్షుడు.



రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ కేంద్రాల వద్ద కొనుగోళ్లు జరగకపోవడం వల్ల దళారులను రైతులు ఆపేస్తే తక్కువ ధరకు పంటను అమ్ముకుంటూ రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలి.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఆర్టీసి కారినమకులకు కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఏఐటియుసి సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి మునీశ్వర్ అన్నారు. బుదవారం ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ప్రజా రవాణా ప్రైవేటీకరణ వ్యవస్థను అడ్డుకోవడం కోసం ముందు వరుసలో ఉంటామని తెలిపారు. అదేవిధంగా కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన న్యాయమైనహామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మిపథకాన్ని 6 గ్యారెంటీలో భాగంగా రెండు కోట్ల మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలుపరుస్తున్న కార్మికులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎండనక వాననక చలి అనక అధిక పని గంటలు పని చేస్తున్న కార్మికులను ఆదుకోవాల్సింది పోయి చోద్యం చూస్తుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం 90 కంప్లీట్ అయి ఉంది అపాయింట్మెంట్ డేట్ ఇస్తే సరిపోతుంది దానికోసం ఆలస్యం చేస్తూ కార్మికుల జీవితాలతో ఆటాడుకుంటుందన్నారు. ఇది ప్రజా ఉద్యమంగా మారుతుందని ప్రజా రవాణా వ్యవస్థను తీవ్ర ఆటంకం కలగనుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ లాడే శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారుడు వేముల రవి, ఏఐటియుసి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి దాతృత్వం చాటుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందు వరుసలో ఉండే మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన కుక్కల రాజు ఇటీవల మృతిచెందగా కొన్ని సంవత్సరాల క్రితం అతని భార్య సరిత మృతి చెందింది. ఈ క్రమంలో ఇంటర్ చదువుతున్న రమ్య సిందులు అనాదలుగా మిగిలారు. ఇదే విషయంపై వాట్సాప్ గ్రూప్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ఆధ్వర్యంలో సమాచారాన్ని కుక్కల కుమార్ పరికి మధూకర్‌ల ద్వారా సేకరించి గ్రామ గ్రూప్‌లో చేరవేశారు. వీరి దుస్థితికి గ్రామంలోని వివిధ వర్గాలకు చెందిన 57 మంది దాతలు స్పందించి ముందుకు వచ్చారు. వారి ద్వారా సేకరించిన రూ.54000 బాలికల పేరా పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసిన పత్రాలను బుదవారం వారికి అందించారు. అలాగే స్థానిక అమీనాబాద్ మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ వంతు సహకారం అందించారు. కాగా దాతలు స్పందించి ముందుకు రావడం పట్ల వారి బంధువులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే కాకుండా గతంలో సైతం వాట్సాప్ గ్రూప్ ద్వారా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక భరోసా కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊడ్గుల శ్రీనివాస్, మహ్మద్ షరీఫ్, కుక్కల చేరాలు, పరికి మధూకర్, రాజు, మేర్గు హరి, కుక్కల కుమార్, కుక్కల మమత తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ధాన్యం విక్రయంలో రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో బుదవారం విలేకరులతో మాట్లాడుతూ కొంత మంది అవగాహన లేని వ్యక్తులు మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన కేంద్రాలు వేగవంతంగా కొనుగోలు జరుగుతున్నాయన్నారు. పండించిన ప్రతి గింజను ప్రబుత్వం కొంటున్నందున రైతులు భరోసాగా ఉండాలన్నారు. ఇప్పటికే 40వేలబస్తాలు వచ్చాయని ఇందులో 9500 బస్తాలు కాంటా అయిందన్నారు. ఇవే కాకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలే తప్పా రైతులను పక్కదారి పట్టించడం మానుకోవాలన్నారు. గత పదేండ్లలో రైతులను బిఆర్ఎస్ మోసం చేసిందన్నారు.

## ఉప్పరపల్లిలో మొక్కజొన్న చేను దగ్ధం

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుదవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎండి.బాషుమియా మొక్కజొన్న చేనులో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిందన్నారు. దీంతో మంటలు ఏర్పడి మొక్కజొన్న పంటలు అంటుకున్నాయన్నారు. సమీప రైతులు వచ్చి ఆర్పే ప్రయత్నం చేసిన అప్పటికే మొక్కొజొన్న పంట పూర్తిగా కాలిపోయిందన్నారు. చేతికందే దశలో మొక్కజొన్న పంట దగ్ధం కావడంతో రైతు కన్నీరు పెట్టుకున్నారు. ఈ ప్రమాదంలో రెండు లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా జరిగిన నష్టంపై ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడితో పాటు స్థానికులు వేడుకుంటున్నారు.

## పేదోడి సొంతింటి కళను సార్ధకం చేసిన ఇందిరమ్మ రాజ్యం



నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పేద ప్రజల సొంతింటి కళను సార్ధకం చేసింది ఇందిరమ్మ రాజ్యమని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామాందన్ అన్నారు. బుదవారం పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని ఆకుతోట కళావతి ఇంటిని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఉండాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్నికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజాపాలనలో భాగంగా వచ్చిన ఇళ్ల దరఖాస్తులను పరిశీలించి,విడతల వారీగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని,పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎమ్మెల్యే దొంతికి ఎల్లవేళల రుణపడి ఉంటామని తెలియజేస్తూ,మున్సిపల్ చైర్ పర్సన్‌ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెర్గు కిరణ్,ఉప్పల శాలూమ్,దేవోజు హేమంత్,మైదం రాకేష్,చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నల్లబెల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల స్వయం పరిపాలన దినోత్సవం పలువురిని అలరించింది. అనంతరం ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి బహుమతి ప్రధాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్ మాట్లాడుతూ బాలబాలికలు ఉపాధ్యాయుల వేషధారణతో పాఠ్యాంశాలు బోధించడం పట్ల తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు కృష్ణ కందకట్ల నాగరాజు మాలోతు వెంకటేశ్వర్లు వేము ప్రవీణ్ అనిత మనోజ పంచాయతీ కార్యదర్శి పృథ్వీరాజ్ స్థానికులు కల్తీ సాంబయ్య విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

నల్లబెల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త




ప్రైవేటు పాఠశాలల వద్దు ప్రభుత్వ పాఠశాలను ముందు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులచే ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం అంకితభావం అర్హత కలిగిన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తారని ఆమె గుర్తు చేశారు. ఉచిత ఏకరూప దుస్తులు. టై బెల్టు షూస్ ఉచితంగా అందించడంతోపాటు రుచికరమైన పౌష్టికమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తారని ఆమె గుర్తు చేశారు. స్థానిక సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు. మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక విద్యార్థులు సరే ఎందుకు విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడవల్లి రాజిరెడ్డి. ఉపాధ్యాయులు స్వరాజ్యం ఫ్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు చందన సహారా. వార్డు సభ్యులు శ్రీహరి సతీష్. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య. సిఆర్పి నరసయ్య పాల్గొన్నారు.

## పిల్లలు సన్మార్గంలో నడవాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



పిల్లలు చిన్ననాటి నుండి సన్మార్గంలో నడిచినప్పుడే వారి జీవితం ఉజ్వలంగా మారుతుందని రెవ.ఈ.సహోదర్ అన్నారు. బుదవారం సెయింట్ జాన్(సీఎస్ఐ) చర్చిలలో మూడు రోజుల వేసవి సీబీసీ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు దైవ్య భక్తి కలిగి ఉండాలని, పెద్దల పట్ల, పొరుగు వారి పట్ల మర్యాదపూర్వకంగా, ప్రేమపూర్వకంగా నడుచుకోవాలని వారు సూచించారు.ఈ సందర్భంగా పిల్లలకు నృత్యాలు, పాటలు, క్విజ్ తదితర కార్యక్రమాలతో ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్ బండారి ఉదయ్, మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 22:



హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ మల్లేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో వివరాలు వెల్లడించారు. మండలం రంగాపురం గ్రామానికి చెందిన చిలువేరు పోశయ్య (66) పై అదే గ్రామానికి చెందిన ఇనుగాల కుమారస్వామి పాత కక్షలు దృష్టిలో పెట్టుకోని ఈ నెల 4వ తేదీన కర్రతో దాడి చేయగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ 18వ తేదీన వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రిలో మృతి చెందారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ మలేష్ తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి దర్యాప్తులో భాగంగా నిందితుడి కోసం సిఐ మల్లేశ్, ఎస్సై సురేష్ సిబ్బందితో వెతుకుతుండగా మొగుళ్లపల్లి పెద్దమ్మ తల్లి గుడి సమీపంలో నిందితుడు ఇనుగాల కుమారస్వామిని అరెస్ట్ చేసి అతడిని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలు, వివాదాలను చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కరించు కోవాలని. హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయబద్ధ సమ్మెకు టీపిఎఫ్ సంపూర్ణ మద్ధతు

**-టీపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

**-ప్రభుత్వంలో విలీనం, ఎన్నికల నిర్వహణకు డిమాండ్..!**

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపిఎఫ్) సంపూర్ణ మద్దతును తెలియజేసింది. బుధవారం కాటారంలో టీపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి 41 రోజుల క్రితం ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినా, కనీసం స్పందించకుండా ఉంది. 41 రోజుల తర్వాత ఐఏఎస్‌లతో కమిటీ వేసినట్టు చెప్పి కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించే వ్యవహారం చేసింది ప్రభుత్వం అని అన్నారు. 'గత ఎన్నికల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు' అని కిరణ్ ఆరోపించారు. ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించకుండా, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని అభిప్రాయపడ్డారు. అనివార్య పరిస్థితుల్లో కార్మికులు సమ్మె పట్టాల్సి వచ్చిందన్నారు. సమ్మెను పరిష్కరించాల్సి న ప్రభుత్వం దానిని విచ్ఛిన్నం చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలంతా ఆర్టీసీ కార్మికులకు అండగా నిలబడాల్సి న అవసరం ఉందని కిరణ్ పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా ఉండి, ఎన్ని ఒత్తిడులు, నిర్బంధాలు ఎదురైనా చైతన్యంతో సమ్మెను కొనసాగించాలని సూచించారు.

## వేయ్యి రోజుల సంరక్షణతోనే పిల్లల సమగ్రాభివృద్ధి

**-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివరాణి**

**-దైనందిన ఆహారంలో చిరుధాన్యాలు తప్పనిసరి**

**-అంకుషాపూర్ సర్పంచ్ సోదారి కల్పన-దేవయ్య**

**-చిన్నారుల కేరింతల మధ్య ఘనంగా గ్రాడ్యుయేషన్ డే**

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం మండలం అంకుషాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం, గ్రాడ్యుయేషన్ డే విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కల్పన దేవయ్య హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ శివరాణి తల్లిపాల, ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. వెయ్యి రోజుల అభివృద్ధి (గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల పిల్లల వరకు) ప్రాముఖ్యత, ప్రీస్కూల్ ఆవశ్యకతల గురించి తెలిపారు. పిల్లలు స్వేచ్ఛా వాతావరణంలో ఆటపాటల ద్వారా విద్య పొందడం వల్ల సమగ్ర అభివృద్ధి సాధించగలరని వివరించారు. ప్రథమ్ ఎన్జీవో సమ్మయ్య పాఠశాల సంసిద్ధత, బాలమేళా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం తదుపరి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించ బడింది. సర్పంచ్ కల్పన దేవయ్య, ఉపసర్పంచ్ కర్క ఉమా శంకర్, సూపర్ వైజర్లు శివరాణి, రమాదేవి, ప్రథమ్ ఎన్జీవో సమ్మయ్య, పంచా యతీ కార్యదర్శి రజిత, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రీ స్కూల్ అసెస్మెంట్ కార్డులను ప్రదర్శిస్తున్న దృశ్యం

# కేసీఆర్‌ను తిట్టించడానికే మీటింగ్ పెట్టించిన దుద్దిళ్ల..!

**-కాటారం సమావేశంలో పుట్ట మధు తీవ్ర ఆరోపణలు..**

**-తెలంగాణ ఉద్యమంలో వ్యతిరేఖిగా ఉన్నా దుద్దిళ్ల...!?**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపణ**

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణకు వ్యతిరేకంగా ఆనాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డినీ వల్లెంకుంటకు తీసుకువచ్చి తెలంగాణ వాదాన్ని అణిచివేయాలని చూసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్, ఈనాడు తెలంగాణ ఉద్యమనేత మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టించడానికే కాటారం మండలంలో మీటింగ్ పెట్టి సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నస్తూరిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో నిర్వహించిన మీటింగ్ కాటారం మండలాన్నే అపవిత్రం చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి గొంతెత్తి మాట్లాడితే గొప్పగా అనుకుంటున్నాడేమో గానీ, ఆయన మాటలు విని సమాజమంతా అసహించుకుందని పుట్ట మధూకర్ తేల్చారు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి మురికినోటితో నోటికచ్చినట్లు మాట్లాడాడని, ఒక మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొడుతామంటాడా అని అగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి బుద్ధి లేకుండా మాట్లాడుతుంటే పక్కనే బుద్ధి ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల నిలుపరించాలి కదా అన్నారు. అంటే కావాలనే కేసీఆర్‌ను తిట్టించడం కోసమే ఇక్కడ మీటింగ్ పెట్టించాడని అర్థమవుతుందని చెప్పారు. ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీల గురించి చెప్పి భుజాలు చరుసుకుంటున్నారని, ఇచ్చిన హామీలెన్నీ అనే విషయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. మానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ రాసిన గ్యారెంటీ కార్డులో నాలుగే ఉన్నాయా అని ప్రశ్నించారు. అందులో మహిళలకు 2500, రైతులకు 15 వేలు, కౌలు రైతులకు ఇస్తామన్నవి ఏవీ లేవా అని, పింఛన్లు పెంచకుండా, యువ వికాసం అమలు చేయకుండా గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మూడేళ్లకు 3 వేల ఇళ్లు మంజూరు చేసింది అవి కూడా ఎన్నికలు వచ్చిన సమయంలోనే ఓట్ల కోసం ఇచ్చారని విమర్శించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఇక పనికిరాదని మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, నిన్న అదే కాళేశ్వరం మీదుగా కాన్వాయ్‌లో ఎలా వెళ్లావని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఒక ప్రాంతంలో మీటింగ్ వస్తున్నాడంటే ఆ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించడమో, ఏదైనా పరిశ్రమను తీసుకురావడమో జరుగుతుంది కానీ, ఇక్కడ మాత్రం కేవలం కేసీఆర్‌ను తిట్టాలనే ఆలోచనతోనే మీటింగ్ పెట్టారన్నారు. నియోజకవర్గంలో అనేక వనరులు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని పరిశ్రమనో, ఫ్యాక్టరీనో తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 40 ఏళ్లుగా దుద్దిళ్ల కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏ ఒక్కరికి మేలు చేయకపోగా వేలకోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈనాడు చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఆనాడు తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని, అంటే ప్రజలను చిన్నకాళేశ్వరం పేరుతో మరోసారి మోసం చేశాడని అర్థమవుతుందన్నారు. ఆరెంద మానేరుపై వంతెనకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడని, ఆ పనులు ఎన్నడు మొదలు పెడుతారో అర్థం కావడం లేదన్నారు. డిసెంబర్ 04న మంథని గోదావరినది పై వంతెనకు శిలాఫలకం వేశాడని, కానీ రెండున్నర ఏళ్ల క్రితమే వంతెనకు జీఓ వచ్చిందని, శిలాఫలకం వేసి ఏడాది కాబోతుందని ఇప్పటి వరకు పనులు ముందుకు సాగడం లేదన్నారు. కేవలం అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం చేస్తారని, అబద్దాలతోనే అధికారం నడిపిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన నాయకుడు కేసీఆర్‌ని చెట్టుకు కట్టేసి కొడుతా అంటారా..? చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఆనాడు వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని తొమ్మిది వందల రోజులైనా అమలు చేయకపోవడం చేతకాని తనానికి నిదర్శనమన్నారు. సీమాంధ్రుల చెప్పులు మోసిన రేవంత్‌రెడ్డి ఆనాడు ఉద్యమకారులను తుపాకులతో బెదిరించిన విషయం ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు. ఆనాడు కేసీఆర్ తెలంగాణాను సాధించకపోతే ఈనాడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా, దుద్దిళ్ల శ్రీధర్ మంత్రిగా ఉండేవాడా అని ప్రశ్నించారు. మీ మాటలు, మీ అబద్దాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌లను చింతబరిగెలతో కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస పార్టీ కాటారం, మహముత్తారం, మహదేవపూర్ మండలాల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, మార్క రాము, లింగంపల్లి శ్రీనివాస్ రావు, కాటారం, ప్రతాపగిరి సర్పంచ్‌లు పంతకాని సడవలి, ఊర వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్, కొండగొర్ల వెంకటస్వామి, మానేం రాజబాపు, రత్న రమేష్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుకు తప్పని స్టాప్లింగ్ "నంబర్" కష్టం..!




**బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

రుతుపవనాల రాకముందే ధాన్యం అమ్ముకోవాలని ఆరాటపడుతున్న రైతులకు ఐకేపీ కేంద్రాల్లో కొత్త కష్టాలు ఎదురవుతున్నాయి. నిబంధనల పేరుతో నిర్వాహకులు చేస్తున్న జాప్యం, వింత పోకడలు అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. తాజాగా జనగామ జిల్లా బండనాగారం గ్రామంలోని ఐకేపీసెంటర్ నిర్వాహకులు జారీ చేసిన హుకుం స్థానికంగా కలకలం రేపుతోంది. ధాన్యం తూకంవేసిన తర్వాత బస్తాలను నింపే ప్రక్రియలో భాగంగా ప్రతి సంచికి రైతులే స్వయంగా నంబర్ కోడింగ్ (స్టాప్లింగ్) వేసుకుని తీసుకురావాలని నిర్వాహకులు ఖచ్చితంగా చెబుతున్నారు. నంబర్లు వేస్తేనే ధాన్యం నింపుతామని, లేదంటే లేదని మొండికేస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ అదనపు భారాన్ని తమపై నెట్టడం ఏమిటని వారు నిలదీస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంచులు ఇవ్వడం నుండి, వాటికి నంబర్ కోడింగ్ వేయడం వరకు అన్ని పనులూ నిర్వాహకులే చూసుకునేవారు. కానీ ఇప్పుడు రైతులే ఈ పనిచేయాలని వేధించడం ఏమిటని? రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎండవేడికి కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్న తమకు, ఇప్పుడు ఈ నంబర్ల గోల అదనపు శ్రమతో పాటు సమయాన్ని వృథా చేస్తోందని వారు ఆరోపిస్తున్నారు. సాధారణంగా కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, ప్యాకింగ్ స్టాప్లింగ్ బాధ్యతలను నిర్వాహక సంస్థలే పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ బండనా గారంలో అందుకు విరుద్ధంగా రైతులకు పనులు అప్పగించడంపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించా లని, రైతులపై ఇలాంటి అదనపు భారాలు వేయ కుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని 29వ డివిజన్లో చిలువేరు సాయి చక్రపాణి జ్ఞాపకార్థం చిలువేరు సాయి శ్రీనివాస్ చలివేంద్రం ఏర్పాటు చేయగా 29వ డివిజన్ కౌన్సిలర్ వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తంకుమార్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి నిజాం పాషా, ఎండి వాజిద్, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పుట్టపాక యాదగిరి తల్లి పుట్టపాక లక్ష్మి దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యులు గటిక అజయ్ కుమార్ పాల్గొని మృతిపట్ల సంతాపం తెలిపి నివాళ్లరిపంచారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర పెరక సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి, మాజీ రామాలయ కమిటీ చైర్మన్ సులం సారయ్య, మూసినా మాధవ్, కాసు మల్లికార్జున్ రెడ్డి, కొల్లి కృష్ణ రెడ్డి, మూర్తి, శ్రీను, జమంజ్యోతి రాజు, దేవనబోయిన వినోద్, అభి యాదవ్, తిప్పని సుభాష్, బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి

**జనగామ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

వరంగల్ జిల్లా మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్ సాధు సంగీత మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిందితులను సంగీత మరణానికి కారణమైన కానిస్టేబుల్‌ను వెంటనే అరెస్టుచేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. రక్షణ కల్పించాల్సిన పోలీసుశాఖలోనే మహిళా కానిస్టేబుల్‌కు వేధింపులు ఎదురవ్వడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. బాధ్యులపై ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నేతలు గన్ను నరసింహులు, బెజుగం బిక్షపతి, పి రవీందర్, ఆంజనేయులు, వేద కుమార్, పబ్బ సంతోష్ తదితరులు పాల్గొని సంగీత కుటుంబానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



**కొడకండ్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా అదే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తోందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, దోమల నివారణకోసం ఏసీఎం స్ప్రే ఇంటింటా కొట్టించే కార్యక్రమాన్ని స్థానిక వైద్యసిబ్బందితో కలిసి ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోమలవల్ల అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కోవడం జరుగుతుందని దీని నివారణకోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎండీ షన్ను, ఏఎన్ఎం సదమ్మ, ఆశలు యాకమ్మ, ధనలక్ష్మీ, శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల ధర్నా..




**జనగామ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జనగామ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్లు, ఇతర కార్మికులు ధర్నా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని ఆర్టీసీ బస్సు లన్నీ డిపోకే పరిమితమయ్యాయి. తమ సమస్యల పరిష్కారం అయ్యే వరకు విధులకు హాజరుకాబోమని కార్మిక సంఘాలు స్పష్టం చేయడంతో రవాణావ్యవస్థపై తీవ్రప్రభావం పడింది. దీంతో ప్రయాణి కులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. డిపోపరిధిలో ఉన్న అద్దెబస్సుల్లో కొన్నింటిని తాత్కాలికంగా ప్రైవేట్ సిబ్బందితో నడిపిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులకు కనీస రవాణా సౌకర్యం అందించేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పరిస్థితిని సమీక్షించేందుకు కలెక్టర్ ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఎక్కడా ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మరిన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కూడా ఆదేశించారు. ప్రస్తుతం ప్రధాన రూట్లలో కొంతవరకు అద్దె బస్సులు నడుస్తున్నప్పటికీ, ఆర్టీసీ బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో అంతర్గత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు



**నెక్కొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణానికి చెందిన లకావత్ సునీత సంతోష్‌ల కుమార్తె జయశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకకి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వీరితో పాటు మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, సరస్వతి ఐరన్ షాప్ ప్రొప్రైటర్ మల్లారెడ్డి, గాయత్రి దంత వైద్య శాల డాక్టర్ కొమ్ము శ్రావణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలే మూలస్థంభాలు

**దేవరుప్పుల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలే మూల స్తంభాలు అని సీతారాంపురం సర్పంచ్ బస్వఎలేంద్ర అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఎలేంద్ర హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిడ్డపుట్టిన తర్వాత తల్లిసంరక్షణలో పెరిగాక ఆచిన్నారిని అంగన్వాడీ కేంద్రాలకే పంపుతున్నారన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసంతో పాటు మంచిబుద్ధులు నేర్పించి చదువుపై ఆసక్తి ఉండేవిధంగా చేయాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. చిన్నారుల్లో అంగన్వాడి విద్యనే ప్రథమంగా కీలకమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయురాలు స్వరూప, అంగన్వాడీ టీచర్లు పానుగంటి అన్నపూర్ణ, పెండెం సువర్ణ, పైండ్ల యాక లక్ష్మీ, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

**కొడకండ్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**



ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరు సద్విని యోగం చేసుకోవాలని సర్పంచ్ దూలం మమత సతీ ష్ గౌడ్ తెలిపారు. తహసీల్దార్ అనిల్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సురేష్‌నాయక్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలోని రైతులకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులో ఉంచాలన్న సదుద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ కేంద్రాన్ని మంజూరు చేసినట్లు వివరించారు. గిట్టుబాటు ధరను పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు ధరావత్ రాజేష్ నాయక్, ఎన్.వెంగళరావు, మసురం రవీందర్, అందె యాకయ్య, దూలం సతీష్, ధర్మారం భిక్షపతి పాల్గొన్నారు.

## వడ్లకొనుగోలు కేంద్రం ప్రారంభం

**తరిగొప్పుల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలంలోని బొంతగట్టునాగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని గ్రామసర్పంచ్ కుర్రె మల్లయ్య బుధవారం రోజున ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2389, కామన్ గ్రేడ్ 2369, సన్న వడ్లకు అధికంగా 500రూపాయలు చొప్పున ప్రభుత్వం బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వంద్వారా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, జిపిఒ తిరుపతి, మహిళ సంఘం సభ్యులు శాంత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి, రవినాయక్, భూక్య జుమ్లాల్ నాయక్ రాకేష్, రాజు, రైతులు పాల్గొన్నారు.

## బుడి బుడి అడుగులతో గిరిప్రదక్షిణ చేసిన చిన్నారి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

సిద్దేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో ఒక అపురూప దృశ్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. వందలాదిమంది భక్తులు పవిత్రమైన కొండచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న వేళ, ఒక పసిపాప తన చిన్ని పాదాలతో వేస్తున్న బుడిబుడి అడుగులు అందరి దృష్టినీ ఆకర్షించాయి. సాధారణంగా గిరిప్రదక్షిణ అంటే కిలోమీటర్ల కొద్దీ నడవాల్సి ఉంటుంది. పెద్దవారే అలసిపోయే ఈ మార్గంలో, ఆ చిన్నారి ఏమాత్రం బెరుకు లేకుండా, ఉత్సాహంగా అడుగులు వేయడం అక్కడి వారిని ఆశ్చర్యపరిచింది. భక్తులు చేసే ఓం నమశ్శివాయ్య మంత్రోచ్చారణల మధ్య ఆపాప నడుస్తున్న తీరుచూస్తుంటే, సాక్షాత్తు ఆ పరమశివుడే ఆ బిడ్డ రూపంలో అడుగులు వేస్తున్నాడా అన్నట్లుగా ఉందంటూ పలువురు భక్తులు భక్తిభావంతో మురిసిపోయారు.

## విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ పంపిణీ

**బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆరోగ్యంపట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని బచ్చన్నపేట ఎంఈఓ శ్రీ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దాత శ్రీ బత్తుల ఉపేందర్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా స్టీల్‌వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ నీలకవిత మురళి, ఎంఈఓ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భౌతిక వసతుల కల్పనలో దాతల సహకారం పాఠశాలల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని సర్పంచ్ కవిత మురళి పేర్కొన్నారు. విద్యార్థులకు సేవచేయడం ద్వారా భావితరాల బాగుకోసం కృషిచేస్తున్న దాత బత్తుల ఉపేందర్‌ని ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులందరికీ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, కిషన్, మహమ్మద్ అంకుషావలి, రఘుమూర్తి, సిద్ధులు, శ్యామల, రాధిక, తార పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ లాడ్జిల దందా ఆగేదుందా...?

**అనుమతులు నిల్..**

**లాడ్జిల దోపిడీ ఫుల్..**

**అధికారుల పర్యవేక్షణ నిల్లు...**

**పర్యాటకుల జేబులోకి చిల్లు..**

**అనుమతులు లేని లాడ్జీలను సీజ్ చేస్తామన్న ఇంచార్జ్ ఎంపీడీవో మమత.**




**గోవిందరావుపేట, ప్రభాతవార్త:** పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతున్న గోవిందరావుపేట మండలంలో లాడ్జిల దోపిడి శృతి మించిందనే ఆరోపణలు పర్యాటకుల నుండి వినపడుతున్నాయి.ప్రభాతవార్త క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనలో అనుమతులు లేని లాడ్జిలే ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. పర్యాటక రద్దీ పెరిగిన కొద్దీ లాడ్జ్‌ల దందా గుట్టు విప్పుతోంది. అనుమతులు లేకుండానే పుట్టగొడుగుల్లా వెలిసిన లాడ్జ్‌లు పర్యాటకుల జేబులకు చిల్లులు పెడుతూ దోపిడీకి తెరలేపాయి. అధికారుల పర్యవేక్షణ నిలిచి పోవడంతో లాడ్జిల దోపిడిల అక్రమాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని పబ్లిక్ లో టాక్ ఉంది.

## లక్నవరం, మేడారం వచ్చే సందర్శకులే టార్గెట్....

163వ జాతీయ రహదారి వెంట లక్నవరం సరస్సు, మేడారం సమ్మక్క సారక్క జాతర, భాగోత జలపాతం, మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వంటి పర్యాటక కేంద్రాల వల్ల నిత్యం భారీగా భక్తులు, పర్యాటకులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న కొందరు లాడ్జ్ యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే సంవత్సరాలుగా వ్యాపారం కొనసాగిస్తూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం.

## అనుమతులు నిల్..లాడ్జిల దోపిడీ ఫుల్..

లాడ్జి నడపాలంటే తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ, పోలీస్ అనుమతులు, ఫుడ్ సేఫ్టీ, పొల్యూషన్, పంచాయతీ ట్రేడ్ లైసెన్స్ వంటి అనుమతులు ఉండాలి. కానీ మండలంలో చాలా లాడ్జ్‌లు ఇవేమీ లేకుండానే నడుస్తుండటం అధికారుల అలసత్వాన్ని బట్టబయలు చేస్తోంది. గతంలో వచ్చిన వార్తలపై నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం తప్ప ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఇక లాడ్జ్‌లలో గంటల లెక్కన గదులు ఇచ్చే వ్యవహారం, సీసీటీవీ లేకపోవడం, రిజిస్టర్ నిర్వహణ లేకపోవడం వంటి అంశాలు భద్రతా పరంగా కూడా ప్రమాద కరంగా మారుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.పర్యాటక కేంద్రంగా ఎదుగుతున్న మండలంలో అక్రమ లాడ్జ్‌ల దందాకు చెక్ పడుతుందా.. లేక ఇదే దోపిడీ కొనసాగుతుందా అన్నది ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది.

### అనుమతులు లేకపోతే లాడ్జీలను సీజ్ చేస్తాం.

**మమత, ఇంచార్జ్ ఎంపీడీవో,**

**గోవిందరావుపేట.**



మండలంలో లాడ్జ్‌లు, హోటళ్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ ఎవరూ స్పందించలేదని, త్వరలో రెండో విడత నోటీసులు ఇవ్వనున్నట్లు ఎంపీడీవో మమత తెలిపారు. అయినా స్పందించక పోతే మూడో విడత నోటీసుల తర్వాత అనుమతులు లేని లాడ్జ్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# మంత్రి సీతక్కకు ఆదివాసి ఉపాధ్యాయుల వినతి

**పదోన్నతుల కోసం అప్‌గ్రేడేషన్‌పై త్వరిత చర్యలుకి వినతి.**



**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త ఏప్రిల్ 21:** ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ భాషా పండితులు (గ్రేడ్-2) మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మొత్తం 423 మంది ఉన్నారని తెలిపారు. వీరి పదోన్నతుల కోసం అప్‌గ్రేడేషన్ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ మరియు కార్యదర్శులు ఇప్పటికే ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపినప్పటికీ, సుమారు 26 నెలలుగా ఫైల్ పెండింగ్ లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఆదివాసి ఉపాధ్యాయులు పదోన్నతుల విషయంలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, వెంటనే ఫైల్‌ను పరిష్కరించి అప్‌గ్రేడేషన్ ద్వారా పదోన్నతులు కల్పించాలని మంత్రిని కోరారు.ఇదే సమయంలో రాష్ట్రంలోని జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు సంబంధించిన 8,372 పోస్టులను 2023 సెప్టెంబర్‌లో అప్‌గ్రేడేషన్ చేసి పదోన్నతులు కల్పించారని గుర్తు చేశారు. కానీ గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన 423 పోస్టుల ఫైల్ మాత్రం ఇప్పటికీ ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్పా బాలాజీ, ప్రధాన కార్యదర్శి ఎన్ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి కొర్స చిట్టిబాబు, పెనక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వెన్నునొప్పితో బాధపడుతూ మహిళ ఆత్మహత్య

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు మండలంలోని గొల్లవాడ గ్రామానికి చెందిన నునేటి వసంత (52) అనే మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది.ఆమె గత నాలుగు సంవత్సరాలుగా తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతూ వచ్చారు.అయినప్పటికీ ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో, నిరంతర నొప్పి కారణంగా మానసికంగా కలత చెంది జీవితం పట్ల విసుగుతో ఈ నెల 17వ తేదీ సాయంత్రం సుమారు ఐదు గంటల ముప్పై నిమిషాల సమయంలో తెలియని పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.అస్వస్థతకు గురైన ఆమెను మొదట ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి, అనంతరం వరంగల్‌లోని ఎం.జి.ఎం. ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 21వ తేదీ రాత్రి ఎనిమిది గంటల పద్నాలుగు నిమిషాలకు ఆమె మృతి చెందారు.ఈ ఘటనపై మృతురాలి కుమారుడు నునేటి సతీష్ ఫిర్యాదు చేయగా, ఉపనిర్వాహక అధికారి ఉపేందర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎక్సైజ్ శాఖ స్వాధీన పరుచుకున్న వాహనాల వేలం.

**డిపాజిట్‌తో పాల్గొనాలని నియమం.**

**వేలం పాటా పాడిన రోజు  చెల్లింపు తప్పనిసరి.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ములుగు పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను నేడు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ప్రారంభ ధరలో 50 శాతం మొత్తాన్ని ముందస్తుగా చెల్లించి పాల్గొనవలసి ఉంటుంది. వేలంలో వాహనం పొందిన వారు అదే రోజున మిగిలిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించి వాహనాన్ని తీసుకెళ్లాలి. పాడైన వాహనాలను ముక్కలు చేసి మాత్రమే తరలించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే వాహనం పొందిన వారు వర్తించే పన్నును తప్పనిసరిగా చెల్లించాలి. ఈ వేలంపాట ఈ మధ్యాహ్నం 12.30 గంటలకు భూపాలపల్లి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో ములుగు కేంద్రంలో నిర్వహించబడుతుంది.

## ఏజెన్సీలో క్షుద్ర పూజల కలకలం

**వెంకటాపురం ప్రభాతవార్త,**



ఏజెన్సీ వెంకటాపురం మండలం బోధపురం గ్రామ శివారులో క్షుద్ర పూజల కలకలం ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. నిత్యం వాహనాలు సంచరిస్తున్న ప్రదేశం కావడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రదేశంలో కుంకుమ పసుపు, నిమ్మకాయలు, ముగ్గుతో కూడిన చేతబడి చేసినట్టు ఆనవాలు కనిపిస్తున్నాయి. ఈ క్షుద్ర పూజలు గుప్తనిధుల కోసమే చేసినట్టు తెలుస్తుంది. దీంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని పట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# ఇన్స్పెక్టర్ వెంకటనారాయణకు డిజిపి ప్రశంసా పత్రం

**వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త ఏప్రిల్ 22:** పోలీసుల స్మారక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ములుగు జిల్లాకు చెందిన ఇన్స్పెక్టర్ సి.హెచ్. వెంకటనారాయణ ప్రథమ స్థానం సాధించారు.ఈ పోటీలో "స్థానిక స్థాయి పోలీసింగ్ మెరుగుదలకు పోలీసు అధికారుల పాత్ర" అనే అంశంపై జరిగిన అధికారుల విభాగంలో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో రవాణా విభాగ అధికారి గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విజయానికి గాను రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి  సుధీర్ రామనాథ్ కేకన్ ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.





## ఎస్ఎమ్ఏఎం పథకం కింద రైతుకు పవర్ టిల్లర్ పంపిణీ

**ధర్మసాగర్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త)**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రైతు తోకల రాజిరెడ్డికి బుధవారం ఎస్ఎమ్ఏఎం ( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానైజేషన్ ) పథకం కింద రూ.2,32,143 విలువ చేసే పవర్ టిల్లర్‌ను సబ్సిడీపై మండల వ్యవసాయ అధికారి రాజేష్ నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలు సబ్సిడీపై అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయంలో యంత్రీకరణ పెంపు, ఖర్చుల తగ్గింపు,దిగుబడి పెంపు ఈ పథకపు ప్రధాన లక్ష్యాలని



పేర్కొన్నారు.ట్రాక్టర్లు,రోటావేటర్లు, పవర్ టిల్లర్లు,సీడ్ డ్రిల్లులు,హార్వెస్టర్లు వంటి యంత్రాలపై సాధారణంగా 40 నుంచి 50 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం కంటే ఎక్కువ సబ్సిడీ కల్పిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి లాభదాయక సాగు వైపు ముందడుగు వేయాలని సూచించారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె.. డిపోలకే పరిమితమైన బస్సులు

**ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు**

**( పరకాల ప్రభాత వార్త )**

ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టారు. ఆర్టీసీ జేఏసీ నేతలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మె అనివార్యమైంది. బుధవారం అర్ధరాత్రి నుంచి కార్మికులు విధులు బహిష్కరించడంతో ఎక్కడికక్కడ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. పరకాల ఆర్టీసీ డిపో వద్ద తెల్లవారుజామున జేఏసి నేతలతో కలిసి కార్మికులు పెద్ద ఎత్తున బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు భారీ బందోబస్తుతో మోహరించారు. పరకాల ఆర్టీసీ డిపోలో పోలీసులకు, ఆర్టీసీ కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బస్సులను డిపోల నుండి బయటకు వెళ్లనివ్వకుండా కార్మికులు అడ్డుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మిక నేతలు మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 30 శాతం ఫిట్మెంట్, వేతన బకాయిల చెల్లింపు చేయాలన్నారు. పీఎఫ్, సీసీఎస్ కు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. యూనియన్ల పునరుద్ధరణ



చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి, ఆర్టీసీ యాజమాన్యానికి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు వినతి పత్రాలను అందించినా స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తక్షణం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.అయితే కార్మికుల సమ్మెతో ప్రజా రవాణాకు అంతరాయం ఏర్పడింది. సమ్మె ప్రభావంతో బస్సులు నిలిచిపోవడం వలన ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కాగా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై దృష్టి సారించింది. అద్దె బస్సులను నడిపించడంతో పాటు తాత్కాలికంగా కండక్టర్ల నియామకానికి పదో తరగతి ఉత్తీర్ణులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రకటించారు




## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**భీమదేవరపల్లి: ఏప్రిల్ 22 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భీమదేవరపల్లి పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు అవసరమైన నోట్ బుక్స్ , ఉచిత భోజన సౌకర్యం అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఉపసర్పంచ్ శనిగరం ఐలయ్య , ఉపాధ్యాయులు, కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం రవాణా చార్జీలపై ఆగ్రహం

**క్వింటాల్‌కు రూ.36కు బదులు రూ.15నే ఇస్తున్న వైనం..రైతుకు రావాల్సిన ప్రతి రూపాయి అందాలి:**

**.కమలాపూర్: ప్రభాత వార్త..**



రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే లక్ష ్యంతో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో మక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. గూడూరు, కమలాపూర్,మర్రిపల్లిగూడెం గ్రామాల్లో ఈ కేంద్రాలను ప్రారంభించి రైతులకు భరోసా ఇచ్చారు.మూడు చోట్ల కొనుగోలు కేంద్రాలు గూడూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కమలాపూర్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మర్రిపల్లి గూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పంట చేతికొచ్చిన వెంటనే రైతు ఇబ్బంది పడకుండా గ్రామాలకే కొనుగోలు కేంద్రాలు రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

**పారదర్శకంగా కొనుగోలు జరగాలి:**

ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు. దళారుల ప్రమేయం లేకుండా చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. తూకంలో తేడాలు, కోతల పేరుతో రైతును మోసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఏపీఓ లలితాదేవి, ఎంపీడీవో గుండె బాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, సర్పంచులు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్, కొత్తపెల్లి రాజు, నకీర్త రాజు, రాజేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అన్నదాతకు అండగా అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

# నాసిరకంపనులతో జాతీయ రహదారి

**ప్రమాదకరంగా ఏర్పడ్డ పెద్ద గుంత ,అధికారుల పర్యవేక్షణ లోపం**

**ఆత్మకూరు ప్రభాతవార్త ఏప్రిల్ 22**

ఆత్మకూరు 163 జాతీయ రహదారిపై తాజాగా ఏర్పడిన లోతైన గుంత కాంట్రాక్టర్ నాసిరకం పనుల అసలు రూపాన్ని బయటపెట్టిందని వాహనదారులు మండిపడుతున్నారు. ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు గ్రామ సమీపంలో, మార్కెట్ యార్డ్‌కు వెళ్లే దారి పక్కన ఏర్పడిన ఈ గుంత వాహనదారులకు ప్రమాదం కలిగించేలా మారింది.ఇటీవలే భారీ ఖర్చుతో నిర్మించిన హైవే రోడ్ కొద్ది రోజులకే ఇలాగే దెబ్బతినడం కాంట్రాక్టర్ పనితీరుపై వాహనదారులు విశ్వయం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లేని మెటీరియల్ వాడటం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే రహదారి ఈ స్థితికి చేరిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై ఏర్పడ్డ ఈ గుంతే కాంట్రాక్టర్ నాసిరక నికి నిదర్శనం.రాత్రి సమయంలో గుంత కనిపించక వాహన దారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. గుంతను గమనించిన వాహన దారులు గుంత వద్ద కర్రలు పెట్టి ఇతర వాహ నదారులను అప్రమత్తం చేశారు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి గుంతను పూడ్చడంతో పాటు, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## హుజురాబాద్ డంపింగ్ యార్డ్‌పై ఆందోళన

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..**

**కమలాపూర్: ప్రభాతవార్త.**

హుజురాబాద్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ వల్ల కమలాపూర్ మండలానికి కూడా తీవ్ర ముప్పు ఉందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. కమలాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా చెత్తను శనిగరం, కమలాపూర్, ఉప్పల్ మీదుగా తరలిస్తే 50 కి.మీ. మేర కాలుష్యం వ్యాపిస్తుందని, పంటలు దెబ్బతింటాయని, భూగర్భ జలాలు కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 25 ఎకరాలంటూ 500 ఎకరాలు సేకరించి ప్రైవేట్ సంస్థలకు, ఆదాని గ్రూపుకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పార్టీలకతీతంగా ప్రజలంతా పోరాడాలని పిలుపునిచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో పోతిరెడ్డి పేట నుంచి హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వరకు 10 కి.మీ. పాదయాత్రకు మద్దతివ్వాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## కాజీపేట పట్టణం లోని శాశ్వత గ్రంథాలయ భవనం నిర్మించాలి

**ఏప్రిల్22(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్‌కాజీపేట పట్టణం లోని ప్రభుత్వం స్థలంలో శాశ్వత గ్రంథాలయం నిర్మించాలని అధునాతన మోడల్ ప్రజా గ్రంథాలయా అభివృద్ధి కోరుతూ, 62వ డివిజన్ కార్పొరేటర్,జక్కుల రవీందర్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయవివరిస్తూ,నూతన గ్రంథాలయాలలో మెరుగైన వసతులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంచాలని, తెలుగు భాషా సాంస్కృతిక చైతన్యం కోసం, గ్రంథాలయా పునరుజ్జీవనానికి, ప్రస్తుతం కాజీపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కిరాయికి తీసుకుని నిర్వహిస్తున్న గ్రంథాలయంలో సరైన వసతులు లేవని, గాలి వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అందువల్ల పాత మున్సిపాలిటీ కార్యాలయ స్థలంలో ఆధునిక సదుపాయాలతో నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు

# హీట్ వేవ్ ముప్పుకు ముందస్తు చర్యలు

**దిశానిర్దేశం చేసిన**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త



జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్ట్యా హీట్ వేవ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులకు సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల పనితీరును సమీక్షి ంచారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ రూరల్ వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని పబ్లిక్ ప్రదేశాల్లో షెడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు, వడ దెబ్బ కేసులకు తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, అగ్నిమాపక, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, సంక్షేమ, మునిసిపల్, గ్రామీణ అభివృద్ధి, విద్య, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ హీట్ వేవ్ ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వేడి తీవ్రత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యం కల్పించాలని, వృద్ధులు, పిల్లలు, కార్మికులు జాగ్రత్తగా ఉండేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్వో విజయ లక్ష్మీ ్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాల పంపిణీ

వరంగల్ క్రైం ఏప్రిల్ 22 ప్రభాతవార్త



వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ శరత్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో చలువ కళ్లద్దాలు డొనేట్ చేశారు. బుధవారం హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది విధి నిర్వహణలో ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిబ్బందికి తమవంతు సహాయన్ని అందించిన శరత్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సీతా రెడ్డి గారు మరియు శరత్ కంటి హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హన్మకొండ కూడళ్ళ వద్ద గ్రీన్ మ్యాట్

వరంగల్ క్రైం ఏప్రిల్ 22 ప్రభాతవార్త



వేసవి కాలం దృష్ట్యా హనుమకొండ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అశోకా జంక్షన్ సిగ్నల్ వద్ద వేసవి తీవ్రతను తగ్గించడానికి ప్రధాన కూడల్లో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. వాహనధారులు సిగ్నల్స్ వద్ద వేచి ఉండే సమయంలో ఎండ తీవ్రతను తర్టుకోడానికి ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రయాణంలో పాద వాహనదారులకు ముఖ్యంగా చిన్న పిల్లలు వృద్ధులకు ఎండ తాపం నుంచి ఉపశమనం కలిగించేందుకు ఈ ఏర్పాటు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని గ్రీన్ మ్యాట్‌ను ఏర్పాటు చేసినట్లుగా ట్రాఫిక్ ఇన్స స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు.

## లెనిన్ శ్రామిక వర్గ, కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్సూచి

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో లెనిన్ 156వ జయంతి వేడుకలు**

**జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

వరంగల్ సిటి ఏప్రిల్22 ప్రభాతవార్త




వ్లాదిమిర్ లెనిన్ శ్రామిక వర్గానికి, కమ్యూనిస్టు ఉద్యమాలకు, సిద్ధాంతాలకు దిక్సూచి గా నిలుస్తాడని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మాలోతు సాగర్ అధ్యక్షతన పలువురు తో కలిసి లెనిన్ 156వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర ను మలుపు తిప్పిన విప్లవకారుడు లెనిన్ అన్నారు. రష్యాలో బోల్షివిక్ పార్టీని స్థాపించి జార్ చక్రవర్తుల కు వ్యతిరేకంగా పోరాడి, 1917లో ప్రపంచ శ్రామిక వర్గానికి యోధుడు అని గుర్తు చేశారు. రష్యా లోని రాష్ట్రాలను ఏకం చేసి సోవియట్ రష్యాగా మార్చి మార్క్సిజం సిద్ధాంతాన్ని ప్రపంచ దేశాలకు ఆయువుపట్టుగా లెనిన్ నిలిపాడని అన్నారు. ఆయన చూపిన బాటలో చైనా క్యూబా కొరియా వియత్నాం ఇతర లాటిన్ అమెరికా దేశాలు కమ్యూనిస్టు వామపక్ష సోషలిస్టు దేశాలుగా ఆవిర్భవించాయని అన్నారు. అదే స్ఫూర్తితో పెట్టుబడుదారి దోపిడి పాలకులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజా సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, స్థానిక నాయకులు రవి రాజు వెంకన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపల్లి బస్‌స్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభం

గీసుగొండ ప్రభాతవార్త



గ్రామ ప్రజలకు ,ప్రయాణికులకు ఎండాకాలం తాపానికి తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్టాండ్ వద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచి కూసం స్వరూప రమేష్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. దీనివల్ల బస్‌స్టాండ్ వద్దకు వచ్చే వారికి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడిద ప్రశాంత్, వార్డ్ సభ్యులు పెండ్లి కొమురెల్లి, గోనె రమ, గూడ మంజుల, సల్ల రాజకుమార్, గ్రామ మంచినీటి కమిటీ అధ్యక్షులు గోనె నాగరాజు, మాజీ అధ్యక్షులు పెండ్లి మల్లారెడ్డి, గ్రామ పెద్దలు గూడ సంపత్, ఎరుకల రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోదీ పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గు చేటు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్**

**బిజెపి ఆధ్వర్యంలో మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం**

వరంగల్ సిటి ఏప్రిల్22 ప్రభాతవార్త



మోదీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. బుదవారం పోచమ్మ మైదాన్ సెంటర్ లో బిజెపి పార్టీ ఆద్వర్యంలో మల్లి కార్జున ఖర్గే చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ గత 12 ఏళ్లలో ఇలాంటి మతకలహాలు ఎలాంటి ఉగ్రవాద దాడులు లేకుండా దేశాన్ని కాపాడుతున్నాడని అన్నారు. ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్న మోదీని చూసి ఓర్వలేక తీవ్రవాది అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నమని అన్నారు. దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తిపై అవమానకర పదజాలం ఉపయోగించడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధం అని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేసి, అనంతరం వాటిని సవరించుకున్న సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే వైఖరిని కొనసాగిస్తే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, బైరి నాగరాజు, కందిమల్ల మహేష్, కనుకుంటా రంజిత్ కుమార్, మాచర్ల దీన్ దయాళ్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా నాయకులు కూచన క్రాంతి కుమార్, బైరి శ్యాంసుందర్, అంకాల జనార్ధన్, మాదాసు రాజు, పెద్ది నవీన్, అల్లి అజయ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

**బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు**

**పట్టణ కేంద్రంలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం**

వర్ధన్నపేట/ఏప్రిల్ 22 ప్రభాత వార్త



ప్రధాని నరేంద్ర మోదీపై జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వర్ధన్నపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు అడుప రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సింగం శ్రీనివాస్, యువమోర్చా అధ్యక్షుడు పెందోట పవన్(మహంత్), శక్తి కేంద్రం ఇంచార్జ్ మల్లెపాక అనిల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కర్కసోమిరెడ్డి, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్ రావు, చీపురు వెంకటస్వామి, ఎలిశాల రాకేష్, సుల్తాన్ రాజు, తాళ్లపెల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతన లక్ష్యాలను చేరుకోవాలి

- పనుల ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి
- మౌళిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పనికల్పించి, దినసరి వేతనం అందేలా చూడాలని, నిర్దేశించిన లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాల్సిందేనని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల పురోగతి, నిర్వహణపై జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 12మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 71,415పనులు చేపట్టగా, 1,14,555మంది కూలీలకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. పనుల కొలతలు పూర్తి చేసిన తర్వాత 72గంటల్లోనే రికార్డు బుక్‌లలో నమోదు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులను తరచుగా పరిశీలించాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు వారానికి ఒకసారి పనుల పురోగతిని తనిఖీచేసి, నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. ఎంపీడీవోలు మండలస్థాయి పనితీరుకు బాధ్యత వహించాలన్నారు. పనుల వద్ద తాగునీరు, షెడ్లు, ప్రథమచికిత్స, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. మస్టర్ రోల్స్, వేతన రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ఫీల్డ్ ఆడిట్లు నిర్వహించి, మట్టి వర్గీకరణ, కొలతలు ప్రక్రియలను ఖచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. పనుల ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎటువంటి లోపాలులేకుండా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పనిఅవసరాన్ని బట్టి కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు, పనులు సమయానికి పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధిహామీ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని, పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, గ్రామీణ ప్రాంతాల్లో పనుల లభ్యతనుపెంచి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధికల్పించాలని, కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభించాలని, పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, వారానికి రెండు సార్లు చేపట్టిన పనులకు సంబంధించిన కొలతలను తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో మంజూరయ్యే పనులు ఆరునెలల ఆవశ్యకత కలిగి ఉండాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్డీఓ నూరుద్దీన్, అడిషనల్ డీఆర్డీఓ చంద్రశేఖర్, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.




## బస్టాండ్‌లో ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలి:కలెక్టర్

- తాగునీటి నాణ్యత పరిశీలన





జనగామ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిసౌకర్యాలు కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం బస్టాండ్‌లో తాగునీటి సదుపాయాలను పరిశీలించి, అక్కడ అందిస్తున్న తాగునీటి నాణ్యతను స్వయంగా పరీక్షించేందుకు నీటిని తాగి పరిశుభ్రత, నాణ్యతపై సంతృప్తి వ్యక్తంచేశారు. అదేవిధంగా ప్రయాణికులు వేచి ఉండే సమయం తగ్గించేలా టికెట్లు వేగంగా జారీచేయాలని, ఆలస్యం లేకుండా బస్సులు నడిపి ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని డ్రైవర్లు, కండక్టర్లకు సూచనలు ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్



జనగామ రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా బుధవారం జనగామ మండలంలోని చౌడారం గ్రామ పంచాయతీ పరిధిలో గల టీజీఎంఎస్ జూనియర్ కళాశాల (పీఎం శ్రీ పాఠశాల)ను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు. పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ, ఐటీ, టూరిజం హాస్పిటాలిటీ ల్యాబ్‌లను కలెక్టర్ సందర్శించారు. ప్రయోగశాలలు విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు ఉపయోగపడేలా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని లైబ్రేరియన్‌కు సూచించారు. అలాగే పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### -బడి బాట కార్యక్రమం..:

బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడమే లక్ష్యంగా బడి బాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని, పాఠశాలలో అందించే తాగునీటిని ప్రతిమూడు నెలలకు ఒకసారి ల్యాబ్‌పరీక్షలు చేయించి స్వచ్ఛమైన నీరు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కక్ష సాధింపు రాజకీయాలకు చెక్.. ధర్మం గెలిచింది..

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పును జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వాగతించారు. బుధవారం విడుదలచేసిన ప్రకటనలో ఈ తీర్పుతో కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చివరకు ధర్మమే గెలుస్తుందని ఈ తీర్పు నిరూపించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అనేది కేవలం మెడిగడ్డతో పరిమితంకాదని, అనేక బ్యారేజీలు, కాలువలు, టన్నెల్స్, రిజర్వాయర్లు కలిపిన సమగ్ర ప్రాజెక్ట్ అని వివరించారు. ఆలేరు నుంచి భువనగిరి, కొండపోచమ్మ, మల్లన్నసాగర్, అన్నపూర్ణసాగర్, రంగనాయక్ సాగర్, అప్పర్ మానేరు, లోయర్ మానేరు వరకు విస్తరించిన మహత్తర యజ్ఞమే కాళేశ్వరం అని చెప్పారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర జలవనరుల సంఘంతోపాటు సుమారు 16సంస్థల అనుమతులు లభించాయని, రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో అమలైన సమిష్టి నిర్ణయమని తెలిపారు. అలాగే ఆర్ఈసీ, పవర్‌ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి ఆర్థికసంస్థలు పరిశీలించిన తర్వాతే రుణాలు మంజూరు చేశాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై వచ్చిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవేనని పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. మెడిగడ్డ వద్ద రెండు స్తంభాలు కుంగిన ఘటనను ఆధారంగా తీసుకుని మొత్తం ప్రాజెక్టును విమర్శించడం సరికాదన్నారు. ఆ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన ప్రభుత్వం, రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం చేయడం దురుద్దేశపూరితమని విమర్శించారు. హైకోర్టు తీర్పుతో బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి చెప్పిన విషయాలే నిజమని తేటతెల్లమైందని పేర్కొన్నారు. అసంపూర్తి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టుగా మారిందని వ్యాఖ్యానించారు. ఇకనైనా కక్షసాధింపు రాజకీయాలు మానుకుని రైతుల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కుంగిన స్తంభాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, రైతుల సంక్షేమాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: కడియం



చిల్పూర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

పేదల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం పేదలప్రజలకు ఉపయోగపడే మరో కొత్త పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట, నష్కల్ గ్రామాలలో పలుఅభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లగుట్ట గ్రామంలో 20లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, 25లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే దేశాయితండా గ్రామంలో పిఏసిఎస్ స్టేషన్‌ఘనపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నష్కల్ గ్రామంలో 27లక్షల 50వేల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను, ఇందిరమ్మ ఇల్లు ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు పల్లగుట్ట గ్రామం అంటే ప్రత్యేక అభిమానం అని, ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్లలో ఒక్క పల్లగుట్ట గ్రామానికే మూడుకోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రెండోవిడతలో మరో 30ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇస్తానని, అలాగే 33/11కేవీ సబ్‌స్టేషన్ మంజూరైందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నష్కల్ నుంచి ఉప్పుగల్ రోడ్డు, ఆకేరువాగుపై బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.15కోట్లు ఖర్చు అవుతాయని, మూడునెలల్లో సీఎంతో మాట్లాడి బ్రిడ్జి, రోడ్డునిర్మాణానికి నిధులు మంజూరుచేసి తీసుకవస్తానని హామీ ఇచ్చారు. నష్కల్ గ్రామాన్ని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని దానికి మీ అందరి సహకారం కావాలనికోరారు. కార్యక్రమంలో చిల్పూర్ ఆలయకమిటీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, స్థానిక సర్పంచులు నరసింహారెడ్డి, రాజు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గ్రాడ్యుయేషన్ డే

**నల్లబెల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం కన్నుల పండుగగా గ్రాడ్యుయేషన్ డే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడవల్లి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి అనురాధ మాట్లాడుతూ నాణ్యత గల గుణాత్మక విద్య, సామర్థ్యాల వారి బోధన, కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభిస్తుందని ఆమె గుర్తు చేశారు. అనుభవం గల ఉపాధ్యాయులు పటిష్టమైన పర్యవేక్షణ అంకితభావం గల యాజమాన్యం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉందని ఇలాంటి అన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రైవేటు సెక్టార్లలో నిర్వహించే గ్రాడ్యుయేషన్ డే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించడం అభినందనీయమన్నారు. బాల బాలికల్లో విద్యను నేర్చుకోవాలనే కుతూహలం. ప్రేరణ ఈ కార్యక్రమం పెంపొందిస్తుందని ఉన్నత చదువులకు రాచ బాటగా నిలుస్తుంది అని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు. మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్ లు మాట్లాడుతూ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేషధారణ పలువురి అలరించిందని కార్పొరేట్ పాఠశాలను మైమరిపించే విధంగా మా ప్రభుత్వ పాఠశాల నిర్వహణ జరగడం గర్వంగా ఉందని రాబోయే రోజుల్లో జిల్లాలోనే మా గ్రామ ప్రభుత్వ



పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఇలాంటి విన్నూత కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు విద్య నేర్చుకోవాలని కుతూహలం, ప్రేరణ కలిగి వారు జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి భట్ట సాంబయ్య, వార్డు సభ్యులు శ్రీహరి సతీష్. సీఆర్పీ నరసయ్య. ఉపాధ్యాయులు స్వరాజ్యం ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు చందన, సహారా, బాల బాలికలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ కాలుష్యాన్ని నివారించి ధరిత్రిని కాపాడుకోవాలి

**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు పర్యావరణ కాలుష్యాన్ని నివారించి ధరిత్రిని కాపాడుకోవాలని స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని విజ్డమ్ పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాని పాఠశాల డైరెక్టర్ సయ్యద్ జావిద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరిత్రి (భూమి)ని రక్షించుకోవడానికి సమాజంలోని ప్రతీ ఒక్కరు కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సంవత్సరం (2026) థీమ్ "మన శక్తి మన భూమి(గ్రహం)" అనే నినాదం తో



వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు. రిసోర్స్ పరన్ గా హాజరైన స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలబాలికను ఉద్దేశించి మాట్లాడుతు సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అని భూమి పైన మాత్రమే జీవరాశి మనుగడ సాగించడానికి అవకాశం ఉన్నదని అలాంటి ధరిత్రి (భూమి) ని పరిరక్షించుకొనే బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉన్నదని ధరిత్రి (భూమి) పరి రక్షణ కొరకు సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత గా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. భూమిని రక్షించుకోవడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు హాని కలిగించకుండా ఉంటే చాలు అని కోరినారు. భూగోళం పై మానవ ప్రభావాన్ని తెలియజేయడం, పర్యావరణం పైన అవగాహన కల్పించడం ఈరోజు ఉద్దేశ్యం. పెరుగుతున్న భూతాపం, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ విషయాల పైన ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు రవీందర్లు, బాలబాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం

**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ ఆధ్వర్యంలో లెనిన్ జయంతి సందర్భంగాడివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ ఈ భారత దేశ విముక్తి కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం,దోపిడీ, పీడన, అణిచివేత, కులాలు, మతాలు లేని నవ సమాజ నిర్మాణం కోసం, మర్క్స్ ఇజం, లెనిన్ ఇజం, మావో ఆలోచన విధానమే మార్గమని, కులాలు, మతాలు ఉన్నంత వరకు, వర్గాలు ఉన్నంతవరకు వర్గ పోరాటాలు ఉంటాయని ఆయన అన్నారు.1969 లో సిపిఐ, సిపిఎం, రివిజనిస్టు పందాను వ్యతిరేకిస్తూ సిపిఐ ఎంఎల్ ఆవిర్భవించిందని ఆ వెలుగులో అనేక పోరాటాలు నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందని పదివేల మంది అమరత్వం పొందారని ఆయన అన్నారు. ఆ వెలుగులోనే నేటికీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పోరాడుతుందని వారన్నారు. తెలంగాణ పోరాటం లో న్యూడెమోక్రసీ పార్టీ ఎనలేని పాత్ర పోషించిందని, న్యూడెమోక్రసీ పార్టీ ప్రజల సహకారం తో అనేక ఉద్యమం చేసిందని, పేదవాళ్లకు, కుడు, గూడు, గుడ్డ కావాలని ప్రజా పోరాటాలు నిర్వహించిందని, అనేక విజయాలు సాధించిందని, నేడు కేంద్రం




లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాషాయకరణ పేరుతో కుల మత భావజాలాన్ని రెచ్చగొడుతుందని పచ్చగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి ప్రశ్నించే గొంతుకలను ,ఆదివాసులపై దాడులను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూలక్క, భద్రాజీ,ప్రదీప్,భోగి సారంగపాణి, ప్రజా సంఘాల నాయకులు ఆకుల శైలజ, వెంకటేశ్వర్లు, రాజు, సౌందర్య, ు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మొక్కజొన్న రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మార్కుఫెడ్ ద్వారా మక్కల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయలేదన్నారు. కొనుగోలు కేంద్రాలను పెంచకుండా రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు .కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేటలో 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తేనేడు కేవలం 6 కొనుగోల కేంద్రలను మాత్రమే ఏర్పాటు చేసిందన్నారు.20 రోజులుగా కొనుగోళ్లు నిలిచిపోయాయన్నారు.ఒక్క మొక్కజొన్నా రైతుకు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదన్నారు. 45 రోజుల నుండి 90 రోజుల వరకు అంటూ వాయిదాలు పెడుతుందన్నారు.రైతులకు గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు.గన్ని సంచుల కొరతతో 45 డిగ్రీల ఎండలో రోడ్లపైనా అవస్తలు పడుతున్నారన్నారు.నియోజకవర్గ పరిధిలో 70 వేల ఎకరాలకు పైగా రైతులు ఈ యాసంగిలో మక్కాజొన్నా సాగు చేయడం జరిగిందని, ప్రభుత్వం మక్కల కేంద్రాలను సరిపడ ఏర్పాటు చేయడంలో, మక్కలను కొనడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నామమాత్రంగా ప్రారంభించిదన్నారు.రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను ప్రయివేట్ వ్యక్తులకు రూ. 1600 నుండి 1800 లకు రైతులు అమ్ముకుంటున్నారన్నారు.గతంలో కెసిఆర్ ముందు చూపుతో రైతులకోసం ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు, రైతుబంధు, కొనుగోళ్ళ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపం లా తయారైందన్నారు.ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల



కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 6 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. ప్రభుత్వంవెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మొక్కజొన్నను ప్రభుత్వం మద్దతు ధరకు కొని రైతులను ఆదుకోవాలి లేని పక్షంలో రైతులకు మద్దతుగా రేపటి నుండి నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతామని దీనికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు.

# నర్సంపేట వార్త

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**నల్లబెల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**



విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని మండలంలోని నాగరాజు పల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘున పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణ కంటి రామ్మూర్తి అధ్యక్షతన విద్యార్థులకు ఉత్తీర్ణత ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ శ్రద్ధ ఆసక్తి అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను పఠనం చేసినట్లయితే పరీక్షల సమయంలో సులభంగా సమాధానాలు రాయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉండి ఆటపాటలపై మొగ్గుచూపాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం చిత్రలేఖనం వేయడం లాంటి అంశాలపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్మన్ ఎరికల వెంకటలక్ష్మి మామిండ్ల వీరయ్య పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి. ఉపాధ్యాయులు కునుమల్ల రాజన్ బాబు. విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను మరువరు



**దుగ్గొండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

సమాజంలో అంకిత భావంతో సేవలందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని రేకంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పదవి విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల శాఖాధ్యక్షుడు పొగాకు అచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మనసులో ఉంచుకుంటారన్నారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేసిన వారిని ఎప్పుడు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొలుగూరి సుజాత, ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ఉపాధ్యాయులు అరుణ, లక్ష్మి, పద్మశ్రీ, నిర్మల, శ్రీనివాస్, వీరన్న,తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి జాగ్రత్తలు పాటించాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

రోజు రోజుకు ఉష్ణోగ్రతలు అత్యధికంగా పెరుగుతుండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడంతో చిన్నపిల్లలు, వృద్ధులకు బానుడి ప్రతావం పడకుండా చూసుకోవాలన్నారు. ఉదయం పూట బయటికి వెళ్లి పనులు ముగించుకొని 10గంటల ముందే గృహాలకు రావాలన్నారు. సాయంత్రం 5గంటలకు ఎండ తీవ్రత తగ్గిన అనంతరం బయటికి వెళ్లి తిరిగి గృహాలకు చేరుకోవాలన్నారు. మధ్యాహ్నం వేళల్లో ఇంట్లోనే ఉండాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఇంటి వద్దనే ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన డయేరియా లాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వేసవి కాలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. వేసవికాలంలో నీటిని ఎక్కువగా సేవించాలన్నారు. నూలు వస్త్రాలను ధరించాలన్నారు. వైద్య సిబ్బంది, సూచనలు, సలహాలు పాటించాలన్నారు.

# డిపోలకే పరిమితం అయిన బస్సులు

**ఆర్టీసీ కార్మికుల సమ్మెతో జిల్లాలో నిలిచిపోయిన సర్వీసులు**

**ఉదయం నుంచే డిపోల ఎదుట బైటాయించిన ఆర్టీసీ కార్మికులు**

**సమ్మెతో ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

**మొదటి రోజు సమ్మెతో భూపాలపల్లి డిపోకు రూ. 22లక్షల నష్టం**



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 22ః

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే నేరవేర్చలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మొదటి రోజు విజయవంతం అయ్యింది. 32 డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రగతిరథ చక్రాలు డిపోకే పరిమితం అయ్యాయి. భూపాలపల్లి డిపోకు చెందిన దాదాపు 330 మంది కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో 87 బస్సు సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు పూర్తిగా డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొదటి రోజు సమ్మెతో భూపాలపల్లి డిపోకే దాదాపు రూ.20లక్షలకుపైగా నష్టం వాటిల్లినట్లు సమాచారం.

**డిమాండ్ల సాధనే లక్ష్యంగా కార్మికులు పోరుబాట**

ఏన్నో ఆశలతో ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో విఫలం కావడంతో చేసేదేలేక ఆర్టీసీ కార్మికులు బుధవారం మొదటి డ్యూటి నుండే సమ్మెలోకి దిగారు. ఉదయాన్నే డిపోలకు చేరుకున్న కార్మికులు బస్సులు బయటకు రాకుండా డిపోల గేట్ల వద్ద బైటాయించి నిరసనకు దిగారు. కార్మికులంతా ఏకపక్షవైఖరితో సమ్మెలోకి దిగడంతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, 2021 వేతన సవరణను 30శాతం ఫిట్మెంట్తో అమలు చేయడం, మహాలక్ష్మీ పథకం కింద ప్రభుత్వం ప్రతినెల ఇవ్వాల్సిన రూ. 400కోట్లను ఆర్టీసీకి ఇవ్వడం వంటి 32 సమస్యల పరిష్కరం కోసం కార్మికులు చేపట్టిన సమ్మెకు ప్రజాసంఘాలనేతలు మద్దతు తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు సమ్మెలో ఉండటంతో భూపాలపల్లి డిపో నుంచి వివిధ ప్రాంతాలకు నడిచే 87 సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి. దాదావు 330 మంది కార్మికులు డిమాండ్ల సాధనకు గళమెత్తండంతో బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. బస్సులు నడవకపోవడంతో భూపాలపల్లి డిపోకు బుధవారం ఒక్కరోజే రూ. 20లక్షలకు పైగా నష్టం వచ్చినట్లు సమాచారం.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేవు.... ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

ప్రభుత్వంతో చేపట్టిన చర్చలు విఫలం అయ్యాయని ఆర్టీసీ కార్మికులు బుధవారం ఉదయం నుంచే సమ్మెలో పాల్గొంటారని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. భూపాలపల్లి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు గంటల కొద్ది వేచిచూసి చేసేదేలేక ప్రైవేటు వాహానాల్లో వెళ్లారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెలో ఉండటం అదనుగా ప్రైవేటు వాహనదారులు ప్రయాణికులను దోచుకుంటున్నారు. మహాలక్ష్మీ సేవలకు అలవాటు పడిన మహిళలు బస్సులు అందుబాటులో లేకపోవడంతో చేసేదేలేక అధిక ధరలు వెచ్చించి ప్రైవేటు వాహానాల్లో ప్రయాణించారు. ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయని ప్రభుత్వ వైఖరిపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుని కుటుంబానికి ముదిరాజ్ సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని నారాయణపురం గ్రామాన్ని చెందిన మోటం సదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని బుధవారం ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పెసరు రాజన్న ఆదేశానుసారం ఆ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యులు రావుల కుమారస్వామి పరామర్శించారు. రూ.7500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద అయినా మృతుడు మోటం సదయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ, బిజెపి జిల్లా నేత సుంకరి మనోహార్, ముదిరాజ్ సంఘం నాయకులు లోకేష్, చిరంజీవి, మోటం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ, బోరి కొత్తపల్లి మండలాలకు చెందిన 118 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన స్వల్ప కాలంలోనే అనేక ప్రజా ప్రయోజనకరమైన పనులను చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, మహిళలు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కోసం గదుల పరిశీలన

**సివిల్ ఆస్పత్రిని సందర్శించిన జిల్లా మేనేజర్ విక్రమ్**

చిట్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త;



మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ పి విక్రమ్ బుధవారం సందర్శించారు. సివిల్ ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం రికార్డులను పరిశీలించారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడానికి అనువైన గదులు, వసతులను పరిశీలించారు. వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో మండల కేంద్రాలు డయాలసిస్ సెంటర్ రావడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా టీం లీడర్ అనిల్ ,యామంకి, ఆరోగ్య మిత్రాలు గుర్రం రాజమౌళి, స్వప్న, దేవి, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

భూపాలపల్లి రూరల్ మండలంలోని అటవీ గ్రామాలైన కమలాపూర్,నాగారం, ఆజంనగర్,నందిగామ,దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్దారం ,గొల్లబుద్దారం తండా గ్రామాలలో పి.ఏ.సి.ఎస్, మాక్స్ ఐ.కె.పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఉంటుందని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్.పి.ఎం 18 నుండి 20 వరకు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియచే యాలని ఇలా చేయడం వలన ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు .రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని,ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ డిఎం సివిల్ సప్లై అధికారి రాములు కిరణ్ కుమార్ తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య ఎంపీడీవో, నాగరాజు వ్యవసాయ శాఖ అధికారులు, సతీష్, జి పి ఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు పాల్గొన్నారు..



## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జెండా ఆవిష్కరణ

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ 57వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పట్టణ కార్యదర్శి బంధు సుజాత జెండా ఎగరవేయడం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ నక్సల్ బరి రైతాంగ ఉద్యమ జ్వాలలో పుట్టిన పార్టీ ఇది కమ్యూనిస్టు ఉద్యమ సంపూర్ణ వారసత్వాన్ని గర్వంగా స్వీకరించి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రజల ధైర్యం శక్తి సృజనాత్మక త ఆధారంగా తనను తాను పునరుద్ధరించుకుంటూ ముందుకు సాగుతుంది ప్రపంచవ్యాప్తంగా పాలకవర్గాలు అనేకసార్లు కమ్యూనిస్టు ఉద్యమం ముగిసిందని ప్రకటించినప్పటికీ వారి అంచనాలను తలకిందులు చేస్తూ మళ్లీ మళ్లీ ఊపిరి పోసుకొని ముందుకు సాగుతుంది ఈరోజు ఫాసిస్ట్ పాలకులు కమ్యూనిస్టులను అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నిస్తూ దేశాన్ని ప్రజలను సామ్రాజ్యవాదానికి అప్పగిస్తున్న సమయంలో సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు జెండాను ఎగరవేసి నిజమైన సార్వభౌమ లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్యం గణతంత్రం కోసం పోరాటాన్ని నడిపించాలి మన అమరవీరుల గొప్ప ఆశయాలను నెరవేర్చడానికి ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి సిపిఐ ఎంఎల్ ను అన్ని విధాలుగా విస్తరించి పార్టీని బలోపేతం చేద్దాం అని పిలుపును ఇచ్చారు ఐసా రాష్ట్ర నాయకులు శీల పాక నరేష్ వి సి కె పార్టీ యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బంధు క్రాంతి ఆత్మారాశికాంత్.. కన్నూరు డానియల్ ఆకునూరు జగన్ పార్టీ నాయకులు బంధు సుజాత బుర్రస్వాతి...రాజమణి రోహిత్ బంధు తదితరులు పాల్గొన్నారు..

# మోగిన ఆర్టీసీ సమ్మె సైరన్

**-జిల్లాలో డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు**

**-బస్టాండ్‌లల్లో సమ్మెకు దిగిన ఆర్టీసీ కార్మికులు**

**-ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగ జెఏసి పిలుపు మేరకు బుధవారం మహబూబాబాద్ జిల్లా అంతటా ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. బస్సులు అన్ని డిపోలకే పరిమితమైయ్యాయి. పోలీసుల జోక్యంతో



బస్సులను బయటకు తీసే క్రమంలో ఆర్టీసీ కార్మికులు బస్సులకు అడ్డంగా పడుకొని నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్విగ్న వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు కార్మికులను చెదరగొట్టి రెండు బస్సులను నడిపించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామిలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకసార్లు విన్నవించినా గత రెండున్నర సంవత్సరాల నుండి కాలయాపన చేస్తూ కార్మికుల సమస్యలను గాలికొదిలేశారని తద్వారా సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. 2017ఏరియర్స్ విడుదల చేయాలని, 2021 నుండి 2025వరకు పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో 14వేల మంది పదవి విరమణ పొందారని వారి స్థానంలో నూతన నియామకాలను చెపట్టాలన్నారు. ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడి చేస్తుందని, ఆర్టీసీ కార్మికుల పనిబారాన్ని తగ్గించాలన్నారు. డిమాండ్‌లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెతో ప్రయాణీకులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమ్మెలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జెఏసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**-విద్యార్థులు, ఉపాధ్యాయులు లేకపోవడంతో**

**-ఎమ్మెల్యే మురళీనాయక్ ఆగ్రహం**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్22.1



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధి 35వ వార్డులోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల సమయంలో ఉదయం 10.30గంటలకే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిఈవో రాజేశ్వర్‌రావుకు ఫోన్‌చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని విదుల్లో నిర్లక్ష్యం వహించి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తే చర్యలు తప్పవన్నారు. ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షురాలు ఉమ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీల్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, వార్డు కౌన్సిలర్ నారాయణ, రాజుగౌడ్, శ్రీను, సురేష్, రాజేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్22,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సనప పొమ్మన్న జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ విప్లవోద్యమ చరిత్రను విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1870లెనిన్ జన్మదినం సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్)పార్టీ స్థాపన దేశ రాజకీయాల్లో కిలక పరిణామంగా నిలిచిందన్నారు. భూమి,భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటాలు సామాన్య ప్రజల జీవితాల్లో మార్పులకు దారితీశాయన్నారు. గోదావరిలోయలో ప్రతిఘటన పోరాటాలుగా విస్తరించిందని ఈ పోరాటాల ఫలితంగా ఆదివాసీలు లక్షల ఎకరాల్లో భూములను సాగుచేసుకునే హక్కు పొందారని తెలిపారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న నాయకులు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ విప్లవ పంథాను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, పివోడబ్ల్యూ ర్షా ఉపాధ్యక్షురాలు చందా అరుణ, రాష్ట్ర నాయకురాలు భాగ్యలక్ష్మి, నర్సిరెడ్డి, యాకయ్య, వీరన్న, గణేష్, భావన, ఋషి, అనురాధ, రేఖ, శ్రీనివాస్, కొమురయ్య, బాలు, లక్ష్మి, అప్పలమ్మ, కోమల, శ్రావణి, సోమక్క, ఎల్లమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

## రామచంద్రపురం అంగన్వాడీలో అన్నప్రసన,అక్షరాభ్యాసం



బయ్యారం,ఏప్రిల్22,ప్రభాతవార్త:

బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామ పంచాయతీలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షంలో భాగంగా అన్నప్రసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ వనితమంగీలాల్ తెలిపారు. పిల్లలు జన్మించిన ఆరు నెలల తర్వాత అన్నప్రసన, రెండు సంవత్సరాల పదకొండు నెలల తర్వాత అక్షరాభ్యాసం చెయ్యాలనే లక్ష్యంతో గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించినట్లు తెలిపారు. పోషకాహార లోపాల్ని నివారించుట పిల్లల సంపూర్ణ ఆరోగ్య అభివృద్ధిలో భాగంగా పోషణ పక్షంలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు జగదాంబ, మమత, సారమ్మ, సరిత, పార్వతి, అరుణ, కృష్ణకుమారి, ఆశావర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తాగునిటీ సౌకర్యలపై అధికారుల పరిశీలన.

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 22.

బయ్యారం మండలం మేజర్ గ్రామపంచాయతీలో గతంలో రూరల్ డెవలప్మెంట్ పథకం కింద మంచినీటి బావులను అధికారులు పాలక వర్గాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పైప్లైన్ ద్వారా ఏ కాలనీకి ఆ కాలనీకి మంచినీరు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకునేవారు. మిషన్ భగీరథ పథకం వచ్చిన తర్వాత మంచినీటి ట్యాంకులకు మిషన్ భగీరథ పైప్ లైన్స్ లింక్‌అప్ చేయడంతో మంచినీటి బావుల ద్వారా నీరును సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ గుగులోత్ కిషన్ నాయక్ పైప్ లైన్ పనుల కోసం ఎస్సి కాలనీ లో వాటర్ ట్యాంక్ పరిశీలన చేశారు. దీనిపై తగు నివేదిక ఏర్పాటు చేసి దానికి ఎస్టిమేట్ చేసే విధంగా డబ్ల్యూ ఎస్ అధికారులకు నివేదికను ఇవ్వనుట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ పంచాయతీలో వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు తగు చర్యలు తీసుకొని ఉన్నట్లు సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెడబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో చలివేంద్రం ఏర్పాటు

బయ్యారం,ఏప్రిల్22,ప్రభాతవార్త:



వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి రామచంద్రపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ వనితమంగిలాల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ వనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్పా బయటకు రావోద్దని సూచించారు. వాహనదారులు, కూలీలు, ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

బయ్యారం,ఏప్రిల్22,ప్రభాతవార్త:

బయ్యారం మండల ప్రజల సౌకర్యార్థం తహశీల్దారు కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు నాగరాజు తెలిపారు. బుధవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహకురాలు ప్రేమలత, ఆర్.ఐ ఉపేందర్, సందీప్, వెంకన్నలతో కలసి ఆధార్ నమోదు కేంద్రాన్ని తహశీల్దారు నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్‌కు సంబందించిన మార్పులు, చేర్పులకై ఇక్కడ ఆధార్ నమోదు, నవీకరణ, ఫొటో మార్పు,



ఫోన్‌నెంబర్ లింక్ వంటి సేవలను పొందవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఆధార్ సంబందిత పనులను ఇక్కడే పూర్తిచేయగలిగే అవకాశం ఉందన్నారు. ఆధార్ సేవల కోసం 6300165036 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన

బయ్యారం,ఏప్రిల్22,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ముస్తాఫా నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులకు అనప్రాసన, గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మురుకులు, గ్రుడ్లు, బాలామృతం, పండ్లు, పౌష్టికాహారం సమతూల్య ఆహారం తీసుకోవడం వలన గర్భిణీ మహిళలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, ఉప సర్పంచ్ ఉమ, వార్డు సభ్యులు జాని, ఐసిడిఎస్ కార్యకర్తలు విజయ, లలిత, ఉపేంద్ర, పద్మ, కమల, లలిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఆదర్శ గ్రామంగా మార్చడమే నా లక్ష్యం

### సర్పంచ్ డా" చిర్ర యాకాంతం గౌడ్

*నెల్లికుదురు ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ డా" చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి పదవి బాధ్యతలు తీసుకొని నేటికి నాలుగు నెలలు పూర్తయిందని ఈ కొద్ది కాలంలోనే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు అందులో పారిశుద్ధంలో భాగంగా సైడ్ కాల్వల పూడిక మట్టి తీపించామని దోమల నివారణకు ఇప్పటికే మూడుసార్లు ఫాగింగ్ చేపించామని గ్రామ పొలిమేరల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్ల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని జెసిబిల తో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా చదును చేయడం జరిగిందన్నారు రైతుల సమస్యలను అర్థం చేసుకొని వరిదాన్యము విక్రయాలకు ఆటంకాలు కలగకుండా మార్కెట్ స్థలాన్ని చదును చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామంలో సంత (అంగడి ) ఏర్పాటు చేశామని ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ద్వారా 6 వార్డులో రూ" 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మించామని రూ" 10 లక్షలతో మంజూరైన వివో భవనానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు పదో వార్డులో శ్రీహరి తండ వద్ద వేసవికాలంలో త్రాగునీరుకు తల్లాడుతున్న తండావాసుల ఇబ్బందులను గుర్తించి బోరు ద్వారా పైపులైను వేపిచ్చి నీరు అందించామని అన్నారు గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద ఎల్ఈడి లైట్ల ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరిషరాములు, జెల్ల ఎల్లమ్మ, స్వరూప, అనంతలక్ష్మి, పెరుమయ్య మహేశ్వరి, సరిత మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, అంగన్వాడి ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు



## రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం**

**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చందర్ నాయక్**

*నరసింహుల పేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వంతడ పల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు కల్పించి మధ్య దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు రైతులు పండించిన సన్న రకం వరి కింటాకు 500 రూపాయలు బోనస్ వ్యవసాయానికి నిరంతరం నాణ్యతమైన ఉచిత కరెంట్ రైతు పంటలకు ఎకరానికి 6000 పంట పెట్టుబడి సాయం బీమా కల్పించి రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాకులు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మ్యాచరు వచ్చిన వెనువెంటనే కాంటాలు నిర్వహించి నిర్వహించిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి రాజకీయ వివక్షత లేకుండా ప్రతి ఒక్క రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు సర్పంచ్ బాలు నాయక్ ఉపసర్పంచ్ బిచ్చు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ కమటం వెంకన్న సర్పంచుల ఫోరం అధ్యక్షులు బాబురావు సర్పంచులు రాజేందర్ యాకయ్య రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ దసురు రామకృష్ణ మహబూబ్ ఖాన్ సతీష్ సోమిరెడ్డి లింగన్న ఉపేందర్ నాగన్న మధు వెంకన్న తపాల్గొన్నారు.



## కమ్యూనిజంతోనే ప్రజా విముక్తి

**సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అన్నారపు హనుమంతు**

**ఇనుగుర్తిలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*

కమ్యూనిజంతోనే ఈ దేశంలో ప్రజలకు నిజమైన విముక్తి సాధ్యమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అన్నారపు హనుమంతు స్పష్టం చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బట్టమేకల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్నారపు హనుమంతు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పి.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బొమ్మగాని వెంకన్న మాట్లాడుతూ.. మార్క్సిస్టు మహోపాధ్యాయుడి జయంతి సందర్భంగా ఆవిర్భవించిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, గత 57 ఏళ్లుగా ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న విప్లవ పార్టీ అని కొనియాడారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ.. గత, ప్రస్తుత ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో 9 సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కేసీఆర్‌ను గద్దె దింపి, అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే.. వారు కూడా ప్రలోభాలతో గద్దెనెక్కి ప్రజలకు మొండిచేయి చూపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతం కావాలని, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టమేకల రాజు, పిన్నోజు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ గ్రామంగా మార్చడమే నా లక్ష్యం

### సర్పంచ్ డా" చిర్ర యాకాంతం గౌడ్

*నెల్లికుదురు ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ డా" చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి పదవి బాధ్యతలు తీసుకొని నేటికి నాలుగు నెలలు పూర్తయిందని ఈ కొద్ది కాలంలోనే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు అందులో పారిశుద్ధంలో భాగంగా సైడ్ కాల్వల పూడిక మట్టి తీపించామని దోమల నివారణకు ఇప్పటికే మూడుసార్లు ఫాగింగ్ చేపించామని గ్రామ పొలిమేరల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్ల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని జెసిబిల తో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా చదును చేయడం జరిగిందన్నారు రైతుల సమస్యలను అర్థం చేసుకొని వరిదాన్యము విక్రయాలకు ఆటంకాలు కలగకుండా మార్కెట్ స్థలాన్ని చదును చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామంలో సంత (అంగడి ) ఏర్పాటు చేశామని ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ద్వారా 6 వార్డులో రూ" 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మించామని రూ" 10 లక్షలతో మంజూరైన వివో భవనానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు పదో వార్డులో శ్రీహరి తండ వద్ద వేసవికాలంలో త్రాగునీరుకు తల్లాడుతున్న తండావాసుల ఇబ్బందులను గుర్తించి బోరు ద్వారా పైపులైను వేపిచ్చి నీరు అందించామని అన్నారు గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద ఎల్ఈడి లైట్ల ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరిషరాములు, జెల్ల ఎల్లమ్మ, స్వరూప, అనంతలక్ష్మి, పెరుమయ్య మహేశ్వరి, సరిత మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, అంగన్వాడి ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు




## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్

*నరసింహుల పేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే



కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచి ప్రజల కష్టంలో పాలుపంచుకుంటూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలే లక్ష్యంగా ముందుకు కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు సర్పంచ్ పెదమముల యాకయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ సర్పంచులు బాబురావు రాజేందర్ రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్, రాజశేఖర్ అనిల్ యాదగిరి ఏకే ఖాన్ రామకృష్ణ వెంకన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి ప్రత్యేక తరగతులకు అనుమతివ్వాలి

**జేసీ, డీఈవోలకు ఇనుగుర్తి విద్యాభివృద్ధి కమిటీ వినతి**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల కోసం వేసవి



సెలవుల్లో ఉచిత ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ఇనుగుర్తి గ్రామ విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం వారు జిల్లా కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సెలవుల్లో విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వాహణ, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర విద్యా సంబంధిత మెళకువలు నేర్పించేందుకు పాఠశాల ఆవరణను వినియోగించుకునేలా అవకాశం కల్పించాలన్నారు. అలాగే, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల లేమిని, పెండింగ్ లో ఉన్న నూతన సమీకృత పాఠశాల బిల్డింగ్ నిర్మాణానికి సంబందించిన అనుమతి, ఇతర సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ దార్ల రాంమూర్తి, దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, కమిటీ బాధ్యులు కన్న సాంబయ్య, గంజి రాజేందర్ రెడ్డి, విద్యాపురం నాగేశ్వర్ రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పాఠశాలలో ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

ఏక్‌భారత్-శ్రేష్ఠభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్ష్మీపురం



ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగావిద్యార్థులు కేరళ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ దుస్తులు ధరించి తమ ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నారు. కేరళకు చెందిన ప్రఖ్యాత నృత్యాలను ప్రదర్శించి తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించగా ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు నిఖిల్, ఉమ, భారతి పాల్గొన్నారు.

## ఎన్డీ ఆవిర్భావ దినోత్సవం

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

గూడూరులోని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద బుధవారం లెనిన్ 156వ జయంతి, ఎన్డీ 57వ ఆవిర్భావ దినోత్సవ



వేడుకలు నిర్వహించారు. ఈమేరకు పార్టీ కార్యాలయం ముందు డివిజన్ నాయకుడు అచ్చన్న పార్టీ జెండా ఎగురవేసారు. దేశ విముక్తి జరగాలంటే మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధానమే సరైన మార్గమని నాయకులు మాట్లాడుతు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గజ్జి లింగన్న, జోగ వీరస్వామి, వెంకన్న, కాడెబోయిన నర్సయ్య, అడ్డూరి వెంకన్న, కొట్టెం వజ్జయ్య, దారం సాంబరాజు, కొటెం సమ్మయ్య, రమేష్ యాకన్న పాల్గొన్నారు.

## గ్రామ దేవత సన్నిధిలో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

*నర్సింహులపేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామం పరిధిలో నిర్వహిస్తున్న బొడ్రాయి ఉత్సవాల వేడుకకు బుధవారం ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గారు హాజరై శ్రీ సీతారామ చంద్ర స్వామి, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠ, గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి గ్రామస్తుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్ల శ్రీనివాసరెడ్డి, చల్ల మధు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, వెంకటయ్య, విష్ణు, మోహన్ రెడ్డి, రాంరెడ్డి, రాజు, గండి మల్లేష్, శ్రీనివాసరాజు, బొడ్రాయి ప్రతిష్ఠాత్మకులు గురువర్యులు భాస్కర్ రెడ్డి, వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, పాలకుర్తి సుధాకర్ గౌతమ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డెక్కిన మొక్కజొన్న రైతన్న

### గన్నీ బస్తాల కోసం ఆందోళన

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

మొక్కజొన్న రైతన్న ఆగ్రహం కట్టలు తెగింది. అసహనం హద్దులుదాటి ఆవేశానికి దారి తీసింది. కష్టపడి పండించిన మొక్కజొన్నలు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రానికి తరలించి ఖాళీ బస్తాల కోసం,కాంటాల కోసం రోజుల తరబడిగా ఎదురుచూస్తున్న రైతులు విసిగెత్తి ఆందోళనకు దిగారు. స్థానిక పిఏసిఎస్ కార్యాలయం వద్ద బుధవారం ఖాళీ బస్తాల కోసం ఎదురు చూసిన రైతులు ఓపిక నశించి ఆగ్రహంతో బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఖాళీ



బస్తాలు వెంటనే ఇవ్వాలని, వెంటవెంటనే మక్కలు ఖరీదు చేయాలని నినదించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తన సిబ్బందితో బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని ఆందోళన చేపట్టిన రైతులతో మాట్లాడారు. వారిని బుజ్జగించి, పిఏసిఎస్ వారితో మాట్లాడుదామని శాంతపరచి రైతులతో ఆందోళన విరమింపజేసి అంతా కలిసి పిఏసిఎస్ కార్యాలయానికి తరలివెళ్లారు. అక్కడ రైతుల ముందే ఎస్ఐ పిఏసిఎస్ సిబ్బందితో మాట్లాడి ఖాళీ బస్తాల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇండెంట్ పెట్టిన బస్తాలు రావాల్సి ఉందని చెప్పడంతో ఎస్ఐ అక్కడి నుండే మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడారు. కాగా గన్నీ బస్తాల కేటాయింపులో గోల్‌మాల్ చేస్తున్నారని, టోకన్ల పేరుతో ఇష్టారాజ్యంగా బ్యాగులు ఇస్తూ రోజుల తరబడి కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు పడి ఉంటున్న వారికి బ్యాగులు ఇవ్వడం లేదని రైతులు ఆరోపించారు. దీంతో ఎస్ఐ పిఏసిఎస్ వారితో మాట్లాడి కొనుగోలు కేంద్రానికి మక్కలు తెచ్చిన రైతుల పేర్లను వారు తెచ్చిన మక్కల వివరాలతో వరసక్రమంలో నమోదు చేసి కొనుగోలు కేంద్రం వద్ద జాబితాను ప్రదర్శించాలని, అదే సీరియల్ ప్రకారం గన్నీ బ్యాగులు అందజేయాలని ఆదేశించారు. టోకన్లు జారీ చేయవద్దని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. అదే విశయాన్ని రైతులకు చెప్పి అక్కడి నుండి పంపించారు. కాగా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన సరుకుకు సరిపడా ఇంకా 50 వేల గన్నీ బ్యాగులైతే సరిపోతాయని, అధికారులు వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకొని గన్నీ బ్యాగులు గూడూరుకు పంపించాలని రైతులు డిమాండ్ చేసారు.

## వడదెబ్బతో మహిళాకూలీ మృతి

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

కూలీ పనికి వెళ్లిన మండలంలోని బొద్దుగొండ శివారు మల్లన్నగూడెంకు చెందిన మహిళాకూలీ పుల్సం ఎల్లమ్మ (48) వడదెబ్బకు గురై మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఎల్లమ్మ బుధవారం మిరపతోట



ఏరేందుకు తోటి కూలీలతో కలిసి వెళ్లగా అక్కడే అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు ఆమెను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, ఆమెను పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందిందని వెల్లడించారని ఎస్ఐ తెలిపారు. కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఎల్లమ్మను ఆసుపత్రికి తరలించిన విశయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం వెంటనే సిహెచ్‌సికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అప్పటికే ఆమె మృతి చెందడంతో మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.




## సీసీ కెమెరాల ఏర్పాటు....

*కేసముద్రం, ఏప్రిల్22 ప్రభాతవార్త....*

కేసముద్రం మున్సిపల్ ఎన్నికల హామీల్లో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ ఆగే రామన్న ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 1 లక్ష 2 వేల విలువైన 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అందరికి ఆదర్శనంగా నిలిచారు. ఈనేపథ్యంలో కేసముద్రం మున్సిపాలిటీ



కేంద్రంలోని 11 వార్డు పరిధిలోని ఆదర్శ నగర్ ప్రాంతంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ క్రింద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ సత్యనారాయణ ఆదేశాలమేరకు బుధవారం ఎస్సై క్రాంతి కిరణ్ తన బృందంతో పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల నిఘాతో నేర నియంత్రణకు చెక్ పెట్టొచని, అదేవిదంగా సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో ఎవరైనా చట్టావ్యతిరేక కార్యకలాపాలు సాగించాలన్న బయప డాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రజలకు, ఇటు పోలీసులకు తన వంతు సహకారం అందించిన 11 వార్డు కౌన్సిలర్ ఆగే రామన్నను ఈసందర్భంగా పోలీసుల తరుపున అభినందించారు. అదేవిదంగా కౌన్సిలర్ రామన్న ను ఆదర్శనంగా తీసుకోని మిగితా వార్డు కౌన్సిలర్లు తమ వంతుగా వారి వారి వార్డుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరానియంత్రణకు వారు సైతం సహకారం అందించాలని ఈసందర్భంగా ఎస్సై కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న , మాజీ వార్డ్ మెంబర్ బీరు వెంకన్న, రొడ్డ రాజు , బోడ రవి , ఆగే దేవేందర్ , ఆగే శ్రీను , దరావత్ భీమ తదితరులు పాల్గొన్నారు.

## జనభా గణన భవిష్యత్తుకు పునాది...

*కేసముద్రం ఏప్రిల్ 22 ప్రభాతవార్త.........*

మండలంలోని శ్రీభీ కేసముద్రం (స్టేషన్) పాఠశాలలో నిర్వహిస్తున్న రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా చార్జ్ ఆఫీసర్ స్థానిక తహసిల్దార్ జి.వివేక్ మాట్లాడుతూ జనాభా గణన భారతదేశ భవిష్యత్తుకు పునాది వంటిదని నూతన పథకాలు పరిపాలన విధానాలు నూతన ఆవిష్కరణలు అన్నీ కూడా జనాభా లెక్కల ఆధారంగానే ఉంటాయి కాబట్టి ఎన్యుమరేటర్స్ ఖచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు అడిషనల్ చార్జ్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కాంతి మాట్లాడుతూ ఈసారి డిజిటల్ పద్ధతిలో జనాభా గణన జరుగుతుంది అదేవిధంగా ప్రజలకు స్వీయ గణనకు అవకాశం ఇచ్చారు కాబట్టి వినియోగించుకోవాలన్నారు ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు చక్కని శిక్షణ పొంది మొదటి దశలో ఇండ్ల గణన మరియు ఇండ్ల జాబితా చక్కగా పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సౌజన్య ఫీల్డ్ ట్రైనర్లు యేదునూరి అశోక్, బోరిగం రాములు ఏఎస్ఓ వేణు సూపర్వైజర్లు ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు



# సమ్మెతో జిల్లాలో నిలిచిన బస్సులు

**ప్రయాణికులు లేక వెలవెల బోయిన హన్మకొండ బస్టాండ్**

**ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ**

ఏప్రిల్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమర శంఖం పూరించారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రంలోని 95 డిపోలలో బస్సులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్లలో ప్రయాణికులు లేక వెలవెలబోతుండగా ..డిపోల వద్ద పోలీసు బలగాలను భారీగా మోహరించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రభుత్వంతో నిర్వహించిన చర్చలు ఫలించకపోవడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచే కార్మికులు సమ్మెబాట పట్టారు. దీంతో రాష్ట్రంలోని ప్రధాన డిపోలన్నీ బస్సులతో నిండిపోగా.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 41 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం కాలయాపన చేసిందని, తమ సమస్యల పట్ల మొండివైఖరి ప్రదర్శిస్తుందని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2) గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, 3) 2021, 2025 సంవత్సరాలకు గాను పిఆర్సి అమలు చేయాలని, 5) పెండింగ్ లో ఉన్న వివిధ అలవెన్స్ లను క్లియర్ చేయాలని, 6) 8 గంటల పని విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలనే తదితర డిమాండ్లతో జేఏసీ సమ్మె కొనసాగిస్తుంది.

**అసలు టీజీఎస్ఆర్టిసి జేఏసీ డిమాండ్స్ ఏంటి?**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘ పోరాటంలో ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం అనేది అత్యంత కీలకమైన డిమాండ్. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వ శాఖగా గుర్తించి ఉద్యోగులందరినీ ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని జేఏసీ పట్టుబడుతుంది. దీనితో పాటు 2021, 2025 సంవత్సరాలకు గాను పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆర్థికంగా, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు ఈ వేతన సవరణ



ఊపిరిపోస్తుందని వారు వాదిస్తున్నారు. పెండింగ్ బిల్లులు, సౌకర్యాల కల్పన...కేవలం వేతనాలే కాకుండా 2017 నుండి పెండింగ్ లో ఉన్న వివిధ అలవెన్స్ లను క్లియర్ చేయాలని కార్మికులు కోరుతున్నారు.పనివేళల క్రమబద్ధీకరణ...కార్మికుల సంక్షేమంలో భాగంగా 8 గంటల పని సమయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జేఏసీ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం చాలాచోట్ల అదనపు గంటలు పని చేయాల్సి రావడం వల్ల కార్మికులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని ఇది ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అంటేనే తప్పకుండా అమలు చేయాలని లేని పక్షంలో సమ్మెను మరింత కుదురుతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరిస్తున్నారు. చర్చల పేరుతో కాలయాపన చేయకుండా స్పష్టమైన ఉత్తర్వులు వచ్చే వరకు తాము ఎన్ని రోజులైనా సమ్మె చేస్తామని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కార్మిక సంఘాలు పట్టుబడుతున్నాయి.ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.. అద్దె, ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ..సమ్మె నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో ప్రైవేట్ డ్రైవర్ల సహాయంతో అద్దె బస్సులను, ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతుంది. అయినప్పటికీ సాధారణ రోజుల్లో తిరిగే బస్సుల సంఖ్యతో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో ప్రయాణికులు గంటలు తరబడి వేచి చూడాల్సి వస్తుంది. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు ఇదే అదునుగా భావించి భారీగా చార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వెలువత్తుతున్నాయి. మెట్రో రైల్లో కూడా ప్రయాణికుల రద్దీ అసాధారణంగా పెరిగింది.సమ్మె విరమణకు మంత్రి, ఎండి పిలుపు..ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సమ్మె విరమించి విధులకు హాజరు కావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ వీసీ అండ్ ఎం.డి నాగిరెడ్డి కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నారు. సమ్మె వల్ల సంస్థకు కోట్లాది రూపాయల నష్ట వాటిల్లుతుందని వారు స్పష్టం చేశారు.మరోవైపు తమ డిమాండ్లపై స్పష్టమైన హామీ లభించే వరకు వెనక్కి తగ్గేది లేదని జేఏసీ నాయకులు తెలియజేస్తున్నారు.

# ఫీజుల దోపిడీకి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలేవి?**

**సేవా దృక్పథం ముసుగులో విద్యారంగాన్ని వ్యాపారం**

**వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ**

ఏప్రిల్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, ఏ.ఐ.ఎస్.బి, పి.డి.ఎస్.యు, ఏ.ఐ.ఎస్.ఎఫ్, పి.డి.ఎస్.యు. వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి హకీం నవీద్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్, పి.డి.ఎస్.యు. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికడుతామని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఫీజుల భారం లేకుండా చూస్తామని చెప్పిన మాటలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు తక్షణమే ఆన్లైన్లో పెట్టాలని విద్యాశాఖ అధికారులకు చెప్పిన ప్రతిపాదనలు నేటికీ అమలుకు నోచుకోలేదు. సేవా దృక్పథం పేరిట విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ నేడు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి. పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆశలను ఆసరాగా చేసుకుని



వారికి అనేక మాయమాటలు ప్రచార ఆర్భాటాలతో అరచేతిలో వైకుంఠం చూపించి అడ్మిషన్ చేసుకొని ఆ తర్వాత అడ్మిషన్, బుక్స్ ,స్టేషనరీ, డెవలప్మెంట్, ల్యాబ్, లైబ్రరీ, గేమ్స్ మరియు ఐఐటి, నీట్ ఫౌండేషన్, ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ ఫీజులు అంటూ అనేక రకాల ఫీజుల పేరుతో లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తూ, వారి రక్తాన్ని జలగల్ల జర్రు కుంటున్న స్థితి నెలకొంది. జిల్లాలో కలెక్టర్, డిఇఓ, స్కూల్ ప్రిన్సిపాల్, పేరెంట్స్ తో కలిపి డీ.ఎఫ్.ఆర్.సి. (జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ) సూచనల మేరకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది. ప్రతి స్కూల్లో ప్రతి తరగతికి సంబంధించిన ఫీజుల వివరాలతో కూడిన బోర్డు కచ్చితంగా ఉండాలి. కానీ ఏ ఒక్క ప్రైవేటు విద్యాసంస్థ కూడా ఈ నిర్ణయాన్ని పాటించటం లేదు. పైగా డిఎఫ్ ఆర్ సి కి సంబంధం లేకుండానే ప్రతి సంవత్సరం ప్రైవేట్ విద్యా సంస్థలు 5 నుండి 10 శాతం వరకు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల వద్ద నుండి వసూళ్లు చేసిన ఫీజుల మొత్తంలో 50 శాతం ఆయా స్కూల్స్ లో బోధిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల జీత, భత్యాలకు, 30 శాతం స్కూలు నిర్వహణ, అభివృద్ధికి, మిగతా 20 శాతం మాత్రమే స్కూల్ యాజమాన్యం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నప్పటికీ ఏ విద్యాసంస్థ యాజమాన్యం కూడా అమలుకు పూనుకోకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత పిఎఫ్ ,లేబర్ అధికారుల పర్యవేక్షణ లోపం వలన ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి దక్కవలసిన బెనిఫిట్స్ దక్కకుండా పోతున్నవి. అంతేకాదు విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యా సంస్థ 25 శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ కల్పించాల్సి ఉంది. కానీ ఏ ఒక్క విద్య సంస్థ కూడా విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన సిలబస్ ను పక్కనపెట్టి తమ ఇష్టారాజ్యంగా తమ సొంత సిలబస్ రూపొందిం చుకొని అమలు చేస్తూ బోధిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఒక విద్యా సంస్థ పేరు మీద పర్మిషన్ తీసుకొని, సంబంధిత విద్యాశాఖ అధికారుల వద్ద నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా 4 నుండి 10 వరకు అదనపు బ్రాంచీలు నెలకొల్పుకొని వాటికి డిజి, టెక్నో,ఇ టెక్నో, గ్లోబల్ ప్లే , ఐఐటి, మెడికల్ ఫౌండేషన్, గ్లోబల్, లాంటి తోక పేర్లు తగిలించుకొని విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. రెసిడెన్షియల్ పర్మిషన్ లేకుండా హాస్టల్స్ నిర్వహిస్తున్నారు. కనీసం ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా అపార్ట్మెంట్లలో, ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. కింది నుండి పై వరకు సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆర్థిక తైలాలకు ఆశపడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఎన్నోసార్లు ఆందోళనలు నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

## ప్రతి ఒక్కరు పన్నులు చెల్లించాలి

**-పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత**

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్22,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి తగిన ప్రాదాన్యత ఇస్తుందని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, ఇంటిపన్ను, నల్లాపన్ను, ట్రెడ్‌లైసెన్స్, లే అవుట్ అనుమతుల ద్వారా నిధులు సేకరించాలన్నారు. మున్సిపల్ పరిధిలో నిత్యం శానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దశలవారిగా సిబ్బందిని కేటాయించి వారికి షెడ్యూల్ ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించి యూనిఫామ్స్ ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, మిషన్ భగీరథ, మున్సిపల్ ద్వారా అందించే నీటి సరఫరా నిత్యం గమనిస్తూ ఉండాలని అసవరం ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి పట్టణ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను అరికట్టాలన్నారు. అదేవిధంగా విద్యాశాఖలో 839పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు కిచెన్‌షెడ్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, ప్రహరిగొడ, త్రాగునీటి సరఫరా, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మంజూరై పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, కేసముద్రం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మహబూబాబాద్ ఇంచార్జ్ కమిషనర్ ఉపేందర్, టిపిఓ సాయిరాం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పార్టీ మద్దతు

పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త )

రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ బుధవారం ఆర్టీసీ కార్మికుల సమ్మె బాటపట్టారు. అందులో భాగంగా పరకాల ఆర్టీసీ డిపో ఎదురుగా ఉదయం నుంచే బస్సుల రాకపోకలను నిలిపివేస్తూ ఆర్టీసీ కార్మికులు తమ విధులను బహిష్కరించారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు 54 రోజులు నిరవధికంగా సమ్మె చేశారని అప్పటి ప్రభుత్వపెద్దలు కార్మికుల డిమాండ్స్‌ను పరిశీలించి అమలుకు సిద్ధంగా ఉన్నామని కల్లబొల్లి మాటలతో సమ్మెను విరమింపచేశారన్నారు . కానీ అప్పటి నుండి ఏ ఒక్క డిమాండ్ ను అమలు చేయలేదని,కార్మికుల సమస్యలను లేవనెత్తకుండా కార్మిక సంఘాలను పుట్టుక నిలిపి వేశారన్నారు . 2017 లో చెల్లించాల్సిన బకాయిలు ఇంకా చెల్లించలేదని, 2021, 2025 పే స్కేల్ అమలు చేయాలని కోరారు. ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేసి,ఔట్ సోర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్



అమలు జరిగేవరకు సమ్మె కొనసాగించాలని అన్నారు. బీజేపీ ఆర్టీసీ కార్మికుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి మేఘనాథ్, మున్సిపల్ 12,15వ వార్డ్ కాన్సిలర్లు కుక్కల విజయ్,ఆకుల లావణ్య శ్రీధర్,పరకాల రూరల్ మండల అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, పట్టణ,మండల ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం,గుండె బోయిన నర్సయ్య, జంగిలి రాజేందర్ రావు బిజెపి నాయకులు మారేడు కొండ భాస్కరాచారి, మిడిదొడ్డి నరేష్, మెంతుల సురేష్, దంచనాథుల కిరణ్, కానుగుల గోపీనాథ్,చెంతన్ రెడ్డి, ముత్యాల దేవేందర్, కుంట మల్ల గణేష్, దామ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు

భీమదేవరపల్లి: ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి ప్రారంభోత్సవం చేయనున్నట్లు మండల ఏ పి యం వేణు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం మండలంలోని కొత్తకొండ, భీమదేవరపల్లి ,వంగర, మాణిక్య పూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలకి ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు ,మండల స్థాయి అధికారులు ,రైతులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఏపిఎం తెలిపారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త )

ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి పనులను చేపడుతున్నదని, వీటి అమలు విషయంలో ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో పరకాల శాసనసభ్యుడు రేవూరిప్రకాష్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందించడంలో గ్రామపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం అని,వారి పనితీరును బట్టి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు.గ్రామ స్థాయిలో పనిచేస్తున్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.క్రింది స్థాయి అధికారులతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు అవుతాయని తెలిపారు.వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోని,అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని,గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గంజాయి నిర్మూలన పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం

పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త



)బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముఖ్య నేతలు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని లలిత మినీ కన్వెన్షన్ హాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా పార్టీ పరిస్థితులు, కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే వార్డుల వారీగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు పరకాల పట్టణ కమిటీని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని వెల్లడించారు.పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలం కార్యకర్తలేనని,ప్రతి ఒక్కరూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు .బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని,మరింత పెంచే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు.వార్డుల స్థాయిలో బలమైన నిర్మాణం ఉంటేనే పట్టణ స్థాయిలో విజయం సాధించగలమని, త్వరలోనే వార్డుల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తకు బాధ్యతలు అప్పగిస్తానని చెప్పారు.జగిత్యాలలో నిర్వహించిన కేసీఆర్ సభతో పార్టీకి మరింత బలంచేకూరిందన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయారని తెలుసుకున్నారని మళ్ళీ కేసీఆర్ ని సీఎం గా చూడాలని నిర్ణయించుకొన్నారని పేర్కొన్నారు .రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్,విజయ శ్రీ సయ్యద్ రజాలి

ఏప్రిల్22(ప్రభాతవార్త) కాజిపేట్ మండల్



పశ్చిమ నియోజకవర్గం కాజిపేట్ 63వ డివిజన్లోని అంబేద్కర్ నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహం నుండి మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్ పనులను ప్రారంభించిన 63 వ డివిజన్ కార్పొరేటర్,విజయ శ్రీ సయ్యద్ రజాలి.ఈ సందర్భంగా కార్పొరేటర్,మాట్లాడుతూ కాజీపేట ప్రాంతంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తున్న పశ్చిమ నియోజకవర్గ,శాసనసభ్యులు,నాయిని. రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా డివిజన్లో అభివృద్ధి పనులు ఉన్నాయి వాటిని కూడా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి సెల్ కార్యదర్శి, ఆరూరి. సాంబయ్య,అంబేద్కర్ నగర్ సంఘం మాజీ అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీనీరటి.సాయిరాజ్, అంబేద్కర్ నగర్ సంఘం అధ్యక్షులు, ప్రవీణ్, హైదరాబాద్.చందన,రామస్వామి, ప్రియా, చింటూ, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి,మహా అన్నదాన కార్యక్రమం

ఏప్రిల్22(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్



కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో మూడవరోజు విజయ వంతంగా స్వామివారికి మహా అన్నాభిషేకం నిర్వహించ ారు.అ నంతరం వాడ వాడ నా అన్నదానము నిర్వహించారు హనుమకొండ చౌరస్తా వరంగల్ చౌరస్తా కాజీపేట చౌరస్తా, కాజీపేట,చౌరస్తా మడికొండ చౌరస్తా, విశేషం అన్నదానంని నిర్వహించారు. ఐరావతం పై గణనాథుని ఊరేగింపు పురవీధుల్లో నిర్వహించారు.

## సోమిడి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి ఎనిమిదో వార్షికోత్సవం

ఏప్రిల్22(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

సోమిడి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి కి బుధవారం ఉదయం అమ్మవారి అభిషేకం పూజ కార్యక్రమం, నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సుంచు.చంద్రయ్య, సోమిడి ముదిరాజ్ సంఘం పెద్దలు, స్త్రీలు,పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు

ఏప్రిల్22(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవములు 2026 ఏప్రిల్ 28న సాయంత్రం ఏడు గంటలకు భద్రకాళి భద్రేశ్వరుల చతురస్త్ర సేవ లో భాగంగా భద్రకాళి దేవస్థాన కళ్యాణ బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని జిల్లాలో మొదటిసారి రజక కులస్తులచే అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి ఈ కార్యక్రమానికి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల అనుగ్రహమునకు పాత్రులై ఐహిక ముష్కికానంద ములబడసి తరించ ప్రార్థన.ఈ ఆహ్వానాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక మిత్ర మండలి తరఫున రజక సోదరులచే,మొట్టమొదటిసారి నిర్వహిస్తున్న శ్రీ భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన సందర్భంగా సోమేశ్వర రజక సంఘం సోమిడి కులస్తులు పాలడుగుల.శివకుమార్, పాలడుగుల. రామస్వామి వాళ్ళ పాలడుగుల.సదానందం, పాలడుగుల.హరికిషన్, పాలడుగుల.ఉపేందర్, పాలరుగుల.కుమార్, పాలడుగుల.అనిల్, కుల పెద్ద మనుషులందరికి ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు ఓరుగంటి.పూర్ణచందర్,పండి కొండ.ర వీందర్,పాలడుగుల.ఆంజనేయులు, నాగపురి.దయాకర్, రాచర్ల.సమ మ్మయ్య,చాగంటి.ప్రకాష్.చాగంటి.ఓం ప్రకాష్, ముప్పుసతీష్ ఏప్రిల్ 28న మంగళవారం అశేష భక్తులుగా ఉన్నటువంటి రజక బాంధవులు అందరూ కూడా ప్రాంతాలకతీతంగా విచ్చేసి అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవ మహోత్సవంలో పాల్గొని ఆ దేవి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు

## అన్నదాత ఆర్థిక అభివృద్ధి మా యొక్క లక్ష్యం

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంద మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి సర్పంచులు గారే సంహేద్ర బిక్షపతి రాయిని యాకన్న శిల్ప నరేష్, గుజ సుధాకర్ సూచించారు.బుధవారం మండలంలోని రాయపర్తి కొండూరు జయరాంతండా కేశవాపురం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార సంఘం అధికారి నీరజ, అధికారి కిర నాయక్, సర్పంచ్లతో సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు లేదా ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం ధాన్యాన్ని నాణ్యతను బట్టి గరిష్టంగా 2389 కనిష్టంగా 2369 ల మద్దతు ధరను చెల్లిస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు, సీఈఓలు సోమిరెడ్డి, యాదగిరి, ఏ ఈ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది

ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
ఏప్రిల్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :





ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి కార్మికులను మోసం చేసిందని ప్రభుత్వం మాజీ చీఫ్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం హనుమకొండ బస్టాండ్ లో ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు 41 రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చిన ఈ ప్రభుత్వం కనీసం స్పందించలేదు అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆర్టీసీ కార్మికులకు 44 శాతం పిఆర్సి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనిని అన్నారు. అంతేకాక 2017 పి ఆర్ సి కి సంబంధించి 16 శాతం ఐ.ఆర్ ఇచ్చిన ఘనత కూడా బిఆర్ఎస్ పార్టీ దేనని అన్నారు. అంతేకాక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కెసిఆర్ 90 శాతం పూర్తి చేశారు. ఎన్నికలు రావడంతో ప్రక్రియ అయిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. తక్షణమేఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆర్టీసీ కార్మికుల వెన్నింటి ఉంటామని హామీ ఇచ్చారు

## ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు పిడిఎస్యు సంపూర్ణ మద్దతు

ఏప్రిల్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని గత నెల రోజులుగా వారు ప్రభుత్వాన్ని కోరుతున్నా,వారి కోర్కెలను ప్రభుత్వం పెడచెవిన పెడుతూ కాలయాపన చేసింది.కార్మికులు విధిలేని స్టితిలోసమ్మెబాట పట్టారు. ప్రభుత్వం వారితో చర్చలు జరిపిన వారి సమస్యలు పరిష్కరించకుండా కావాలని ఆర్టీసీ కార్మికులు సమ్మెబాట పట్టేలా ఈ రాష్ట్ర ప్రభుత్వం మే ప్రేరేపించింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెచేస్తే రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఈరోజు ఆర్టీసీ కార్మికులు పెట్టిన డిమాండ్స తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ ద్వారానే ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని ,ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ అభివృద్ధిని చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేయడం వల్ల పాఠశాలలు, కళాశాలకు వెళ్లాల్సిన విద్యార్థిని, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కయ్యానికి కాలు దువ్వినట్టుగా ప్రభుత్వం తాత్కాలిక ఉద్యోగులను పెట్టి ఆర్టీసీ నడిపిస్తామంటే అది కేవలం కార్మికులను రెచ్చగొట్టే పద్ధతి అని అన్నారు.ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో తాత్కాలిక కండక్టర్లు డ్రైవర్లు ఏర్పాటు చేస్తాము



అంటే ఎవరు కూడా స్పందించకూడదు. మనందరం కూడా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇవాళ ఆర్టీసీని వాళ్ళ భుజాల మీద మోసిన కార్మికులు సమ్మె చేస్తూ ఉంటే ఉద్యోగాలు రాక నిరుద్యోగంతో ఉన్న యువతను తాత్కాలిక కండక్టర్లు,డ్రైవర్లుగా పెట్టి ఆర్టీసీ నడిపిస్తామంటే ఇవాళ కార్మికులకి నిరుద్యోగులకి మధ్య ఒక గోడ నిర్మించడమే అన్నారు.కాబట్టి నిరుద్యోగులు అందరం తాత్కాలికల ఉద్యోగుల కోసం కాకుండా ఉద్యోగ నోటిఫికేషన్ వెయ్యాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికుల చేస్తున్నసమ్మెకు మద్దతు తెలుపుతూ మనం కూడా పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు హనంకొండ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ రాష్ట్ర నాయకులు అర్జున్ జిల్లా నాయకులు రేవంత్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

# ఆగిన ఆర్టీసీ చక్రాలు

**సమ్మె సక్సెస్ డిపోల నుంచి కదలని బస్సులు**
**ప్రయాణికులు లేక వెలవెల బోయిన ప్రాంగణాలు**
**నిప్పుల కొలిమిలో నిలబడి ఇక్కట్ల గురైన ప్రయాణికులు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె ప్రభావం బుధవారం స్పష్టంగా కనిపించింది. ఉదయం నుంచే డిపోల వద్ద బస్సులు కదలకపోవడంతో సాధారణ ప్రయాణం పూర్తిగా స్థంభించింది. ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆర్టీసీ సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం న్నారు.డిపోలలో బస్సులు వరుసగా నిలిచిపోయి, ఎక్కడా కదలిక కనిపించకపోవడం సమ్మె విజయాన్ని ప్రతిబింబించింది. సాధారణంగా కిక్కిరిసే బస్ స్టాండ్లు ఈ రోజు వెలవెలబోయాయి. ప్రయాణికులు లేక ఖాళీగా ఉన్న ప్రాంగణాలు ఆర్టీసీ సేవల నిలిపివేతను స్పష్టంగా చూపించాయి.అత్యవసర పనుల కోసం బయలుదేరిన ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూసినా సేవలు అందుబాటులో లేకపోవడంతో కొందరు ఆటోలు, క్యాబ్‌లకు ఆశ్రయించగా, మరికొందరు ప్రయాణాలు వాయిదా వేసుకున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతల మధ్య నిప్పుల కొలిమిలో నిలబడి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఆర్టీసీ సేవలపై ఆధారపడే ప్రజలు ప్రయాణానికి ప్రత్యామ్నాయాలు లేక ఇబ్బందులు పడ్డారు. విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి కూలీలు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఆటంకాలు ఎదుర్కొన్నారు.ఇక సమ్మెకు ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించడంతో యాజమాన్యంపై ఒత్తిడి పెరిగింది. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి. ప్రభుత్వం చర్చలకు ముందుకు రావాలని కోరుతున్నాయి.మొత్తం మీద ఆర్టీసీ చక్రాలు ఆగిపోవడంతో ప్రజల దైనందిన జీవితం దెబ్బతిన్నది. సమస్యకు త్వరితగతిన పరిష్కారం కనుగొనాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు



## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

నెల్లికుదురు ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న స్కావెంజర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇసంపల్లి సైదులు బుధవారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా" రామచంద్రనాయక్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 27 వేల మంది స్కావెంజర్లు ప్రభుత్వ పాఠశాలల్లో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని మూత్రశాలలు మరుగుదొడ్ల శుభ్రత చెట్ల పెంపకం పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచటం తో పాటు అనేక పనులు వారు చేస్తున్నారని విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మిగతా ఉద్యోగుల వాలే వేతనాలను నేరుగా వారి ఖాతాల్లో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు

## భర్తపై అనుమానంతో వివాహిత ఆత్మహత్య

ఇనుగుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

భర్త ప్రవర్తనపై అనుమానంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇనుగుర్తి మండలంలో బుధవారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని పాత తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ అంజలి (29) తన భర్త నరేష్ ప్రవర్తనపై కొంతకాలంగా అనుమానంతో సతమతమవుతోంది. ఈ క్రమంలో మానసికంగా కుంగిపోయిన ఆమె, క్షణికావేశంలో పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలోకి చేరుకున్న అంజలిని కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆమె మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇనుగుర్తి ఎస్సై కరుణాకర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## నిర్దిష్ట గడువు లోపు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:జిల్లాలో నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో ఎలాంటి జాప్యం సహించబోమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.బుధవారం మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇంజనీర్లు, హౌసింగ్ అధికారులు పాల్గొనగా, మండలాల వారీగా పనుల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షి ంచారు. కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు నెమ్మదిగా సాగుతున్నాయన్న అంశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనుల వేగం పెంచాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష ్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారుల నిరక్ష ్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని సూచించారు.ఇప్పటికే స్లాబ్ లెవెల్‌కు చేరుకున్న ఇళ్లను తక్షణమే పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో అవసరమైన సిమెంట్, ఇసుక, ఇతర సామగ్రి కొరత లేకుండా చూసుకోవాలని, కార్మికుల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రతి ఇల్లు నిర్మాణ దశను ఫీల్డ్ స్థాయిలో నిరంతరం పర్యవేక్షి స్తూ, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. లబ్ధిదారులతో సమన్వయం పెంచి, వారి సందేహాలను నివృత్తి చేస్తూ పనులు సజావుగా సాగేందుకు కృషి చేయాలని అన్నారు.పనుల్లో ఆలస్యం, నిరక్ష లిచిపోకుండా, వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబానికొర్పంచ్ చెరుకు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కమలమ్మ, వేల్పుచర్ల ఉప సర్పంచ్ వజ్జె రవి, ముఖ్య నాయకులు శేఖర్, మహేష్, వెంకన్న, శ్రీను, శేఖర్ తదితరులు, రైతులు మరియు హమాలీలు పాల్గొన్నారు

## ఏఐ యుగములో అధ్యాపకులు నిరంతరం నవీకరించుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులతో ఉన్నత విద్యామండలి చైర్మన్ కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో నిలదొక్కుకోవాలంటే అధ్యాపకులు నిరంతరం తమను తాము నవీకరించుకోవాల్సిన అవసరం ఉందని", తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో 22వ తేది ఉదయం, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి సమక్షంలో అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యా సిలబస్‌లో విస్తృత మార్పులు చోటుచేసుకోనున్నాయని, ఎన్ఇపికు అనుగుణంగా క్రెడిట్ విధానం అమలు చేయబడుతుందని చెప్పారు. సరైన మానవవనరులను అందించే బాధ్యత యూనివర్సిటీ లదే అని తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ 2026-27విద్య సంవత్సరానికి విశ్వవిద్యాలయానికి సీపీగెట్ నిర్వహణ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి విశ్వవిద్యాలయ సెమినార్లకు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి తో పాటు వివిధ అధికారులు, బోధనాసిబ్బంది పాల్గొన్నారు. అధ్యాపకులు తమ సందేహాలను చైర్మన్‌తో పంచుకొని నివృత్తి చేసుకున్నారు. అనంతరం ఆయనను శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

## కేయూలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



విశ్వవిద్యాలయ విద్యార్థుల సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా మూడు కీలకమౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సుమారు 3.5 కోట్ల వ్యయంతో 500మందికి సామర్థం కలిగిన భోజనశాల (డైనింగ్ హాల్), రూ.70లక్షల అంచనా వ్యయంతో 2.5లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్, అలాగే స్పోర్ట్స్ హాస్టల్ నుండి కేయూ ఇంజినీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) వరకు రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు విశ్వవిద్యాలయ అబివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి తెలిపారు. టీజీఎస్‌సీహెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ బి.సురేష్‌లాల్, డాక్టర్ ఎన్.సుదర్శన్, ప్రొఫెసర్ మల్లం నవీన్, డాక్టర్ చిర్రా రాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, ఓఎస్‌డీ ప్రొఫెసర్ బైరు వెంకట్రాంరెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.మనోహర్, కేయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ, హాస్టల్ డైరెక్టర్లు డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ కె. సుమలతతో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీ సీపీజెట్ - 2026 సన్నాక సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ కమిటీహాల్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీజీకోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీసీపీజెట్-2026 సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీజీ సీపీజెట్-2026 చైర్మన్‌గా ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించినట్లు కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో టీజీ సీపీజెట్ అర్హత ప్రమాణాలు, ప్రవేశ పరీక్ష దరఖాస్తు రుసుము, పరీక్ష నిర్వహణ షెడ్యూల్ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య జి.హనుమంతు, ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, టీజీ సీపీజెట్-2025 పూర్వ కన్వీనర్ ఆచార్య పాండురంగ రెడ్డి, ఆచార్య టి.మనోహర్, ఆచార్య ఎస్. జ్యోతి, ఆచార్య సి.జె.శ్రీలత, ఆచార్య వై.వెంకయ్య, కన్వీనర్ ఆచార్య రాజేందర్‌కట్ల తదితరులు పాల్గొన్నారు.

## ఆశల నుంచి ఆవాసం వరకు

**-పంకెనలో సాకారమైన 'ఇందిరమ్మ' కల**

**-అట్టహాసంగా పాగే ప్రీతి గృహ ప్రవేశం**

**-పంకెనలో తొలి ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం**

**-మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో పేదలకు పక్కా ఇళ్లు**

పలిమెల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండలంలోని ఇందిరమ్మ పైలట్ గ్రామ పంచాయతీ అయిన గ్రామానికి చెందిన పాగే ప్రీతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడంతో, స్థానిక సర్పంచ్ పాగే వైకుంటం ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి డి.క్రాంతి కిరణ్ చేతుల మీదుగా అత్యంత వైభవంగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం హౌసింగ్ డి.ఇ శ్రీకాంత్ మాట్లాడుతూ..లబ్ధిదారులు అతి తక్కువ సమయంలోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు రూ. 3,40,000 లబ్ధిదారురాలైన పాగే ప్రీతి ఖాతాలో జమ అయ్యాయని ఆయన వెల్లడించారు. ఇంటికి సంబంధించిన చివరి దశ ఫోటోను కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందని, మిగిలిన బకాయి నిధులు త్వరలోనే నేరుగా వారి ఖాతాలోకి జమ అవుతాయని డి.ఇ పేర్కొన్నారు. మండలంలోని మిగిలిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కూడా గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.మా లాంటి పేద కుటుంబాలకు సొంత ఇంటి కల అనేది ఒక తీరని కోరికగా మిగిలిపోతుందేమో అని భయపడేవాళ్లం. కానీ, తెలంగాణ ప్రభుత్వం అందించిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం ద్వారా బుధవారం నా కళ్ల ముందే నా సొంత ఇల్లు సాకారమైందన్నారు. చాలా తక్కువ సమయంలోనే అధికారులు, నాయకుల సహకారంతో మా గృహ ప్రవేశం అట్టహాసంగా జరగడం నా జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకం. ముఖ్యంగా మా ప్రాంత అభివృద్ధి ప్రదాత, మా కష్టాలను గుర్తించి ఈ పథకం అందేలా చొరవ చూపిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, నిరుపేదలకు అండగా నిలుస్తూ, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం సకాలంలో అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ఇప్పటికే నా ఖాతాలో రూ.3,40,000 జమ చేయడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. హౌసింగ్ డి.ఇ శ్రీకాంత్, ఏ.ఇ సందీప్, పంచాయతి కార్యదర్శి శ్రీధర్ మరియు ఇతర మండల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఫోటోలు అప్‌లోడ్ చేస్తూ నిధులు త్వరగా వచ్చేలా సహకరించారు. 'మా ఊరి సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులందరికీ నా ధన్యవాదాలు తెలియజేశారు. వారు అందించిన ప్రోత్సాహం వల్లే అతి తక్కువ కాలంలోనే ఈ నిర్మాణం పూర్తి చేసుకోగలిగినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారురాలు పాగే ప్రీతి కుటుంబ సభ్యులతో పాటు గృహ నిర్మాణ శాఖ డిఇ శ్రీకాంత్, ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి చల్ల ప్రకాష్, గృహ నిర్మాణ శాఖ ఏఇ సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పజా ప్రతినిధులు ఉపసర్పంచ్ రాజమ్మ, వార్డు సభ్యులు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇతర నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## పెద్దతూండ్లలో నూతన కూలింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

జమల్లార్‌రావు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తూ్నడ్ల గ్రామంలో నూతనంగా శ్రీ మల్లికార్జున కూలింగ్ వాటర్ ప్లాంట్ ను బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారా రమేష్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోప్రైటర్ పూసాల రజనీకాంత్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తక్కువ ధరలో స్వచ్ఛమైన ప్యూరిఫైడ్ నీరు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు బండ రాజ్ కుమార్, సీనియర్ నాయకులు మందపల్లి శ్రీధర్, కోట సురేష్ పైడకుల చంద్రు, తిప్పర్తి ప్రసాద్, ఊరుగొండ శేఖర్,పూసలా రవి తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**-మహానీయుల విగ్రహాల ఆవిష్కరణ**

**-ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్**

చిన్నగూడూరు,ఏప్రిల్22,ప్రభాతవార్త:



నేటి యువత మహానీ యుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామ చంద్రునాయక్ అన్నారు. బుధ వారం చిన్నగూ డూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ గునిగంటి కమలాకర్ అధ్యక్షతన జరిగిన విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ప్రొఫెసర్ కాశీంలు పాల్గొని బి.ఆర్ అంబేద్కర్, సర్వాయి పాపన్నగౌడ్, ఏకలవ్యుని, గునిగంటి బుచ్చయ్యగౌడ్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రామచంద్రునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గుండంరాజుపల్లి తనకు పోరాట స్ఫూర్తిని ఇచ్చిందని, గ్రామాల్లో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకొని వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ నేడు తల్లిదండ్రులకు భోజనం పెట్టేవారు కరువైయ్యారని కమలాకర్ తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ గ్రామంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆదర్శవంతమైన జీవితాన్ని, ఆశయాలను కొనసాగించడానికి తోడ్పడుతుందని వారి అడుగుజాడల్లో గ్రామాన్ని అభివృద్ధి చెందేలా కృషిచేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్ వారి తండ్రి చూపిన మార్గంలో నడుస్తున్నారని అతనితోపాటు వారి సోదరులను పలువురు కొనియాడారు. అనంతరం మానుకోట ప్రసాద్, జబర్ధస్త్ కళాబృందం ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు జై బి రాజుతో పాటు అనేకమంది ప్రముఖులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముహూర్తానికి ముందే మిస్టరీ..

**-అనుమానాస్పద స్థితిలో యువతి మృతి**

మరిపెడ,ఏప్రిల్22,ప్రభాతవార్త:

ఈ నెల 29న జరుగాల్సిన పెళ్లికి కేవలం వారం రోజులు మాత్రమే మిగిలి ఉండగా మరిపెడ మండలంలో చోటుచేసుకున్న యువతి అనుమానాస్పద మృతి తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతూ పలు అనుమానాలకు తావిస్తుంది. వివరాల్లోకి వెళితే మరిపెడ మండలం గిరిపురం ఇటుకల గడ్డ తండాకు చెందిన భూక్య సంగీత(19)కు మరిపెడ మున్సిపాలిటి కొత్తతండాకు చెందిన అజ్మీర అరవింద్‌తో ఈ నెల 29న వివాహం నిశ్చయమైంది. గతంలో ప్రేమంలో ఉన్న వీరిద్దరి వివాహానికి మొదట యువతి తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయగా ఆ సమయంలో సంగీత పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అనంతరం ఇరుకుటుంబాల అంగీకారంతో ఇటీవల నిశ్చితార్థం జరిపి పెళ్లి ఏర్పాట్లను ప్రారంభించారు. మంగళవారం అబ్బాయి ఇంట్లో ఎల్లమ్మ పండుగ జరుగగా ఆ కార్యక్రమానికి ఇరు కుటుంబాలు హాజరైనట్లు సమాచారం. అదేరోజు రాత్రి సంగీత, అరవింద్ బైక్‌పై వెళ్లినట్లు తండవాసులు చెబుతున్నారు. అయితే ఆ తర్వాత ఏం జరిగిందో తెలియకుండానే బుధవారం తెల్లవారుజామున గ్రామ సమీపంలోని ఒక బావి వద్ద సంగీత మృతదేహం కనిపించడం సంచలనంగా మారింది. మృతదేహం సమీపంలో రక్తపు మరకలతో ఉన్న చెప్పులు కనిపించడం ఈ ఘటనకు మరింత అనుమానాలను రేకెత్తిస్తుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులకు అన్యాయం..

### -నష్టపరిహారం కోసం ఎదురుచూపులు...!

మహాముత్తారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల పరిధిలోని చిన్న కాళేశ్వరం (పోలారం పెద్ద చెరువు) రిజర్వాయర్ నిర్మాణ పనుల వల్ల భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ పనుల కోసం గతంలో ప్రభుత్వం సర్వే నిర్వహించి, ముంపుకు గురైన భూములను గుర్తించింది. అయితే, ఆ సమయంలో కేవలం పట్టా భూములు ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుందని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు కింద ముంపుకు గురైన మరికొన్ని భూములకు సంబంధించి ఇప్పటికీ ఎలాంటి పరిహారం అందలేదని వారు వాపోతున్నారు. సాగులో ఉండి, ప్రాజెక్టు కోసం భూమిని వదులుకున్న మిగతా రైతులకు కూడా సర్వే నిర్వహించి, తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. తమ గోడును ఆలకించి, తహాశీల్దార్ గారు స్పందించి రీసర్వే నిర్వహించాలని, అర్హులైన ప్రతి రైతుకూ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు. తమకు న్యాయం జరగకపోతే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

## పోలారం అంగన్‌వాడీలో ఘనంగా పోషణ్ పక్వాడ్

మహాముత్తారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని, తల్లులు, బాలింతలకు వివిధ ముఖ్య సూచనలు చేశారు. తల్లిపాల ప్రాముఖ్యతపై దృష్టి సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ..తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలింతల అభివృద్ధికి తల్లిపాల ఆధారమని, దీన్ని క్రమం తప్పకుండా వాడాలని తల్లులకు సలహా ఇచ్చారు. అదే సమయంలో, గ్రామంలోని పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చాలని, సెంటర్‌లో అందించే సేవలను పూర్తిగా వాడుకోవాలని సూచించారు. పౌష్టికాహారం, స్కూల్ కార్డుల పంపిణీ అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని కోరారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు ఉచిత స్కూల్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలోని తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలలో పోషణ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచింది. కార్యక్రమంలో సర్పంచ్ అంబాలా రాజబాపు, పంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు ఏనుగు మోనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి సంతోష్, ఆశాంపెల్లి మధుకర్, ఏఎన్ఎం సంధ్య, ఆశా వర్కర్ మమత, వివో అధ్యక్షురాలు చంద్రగిరి స్వరూప, అంగన్‌వాడీ కార్యకర్త వేల్పుల కౌసల్యతో పాటు ఆయా అధికారులు, తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక..

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధు

మహాదేవపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం పల్గులకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మహిళ ఉపాధ్యక్షురాలు మేకల పద్మ, మహిళా నాయకురాలు లావణ్య, స్వప్న, దుర్గక్క నాయకులు పానెం రాకేష్, పసుల సమ్మరాజు, పానెం రాజయ్యలు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బర్ల కుమార్, వార్డు సభ్యులు సంతోష్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోషణపక్ష కార్యక్రమంలో 'స్క్రీన్ తగ్గిద్దాం..

### -ఆరోగ్యకరమైన చాల్యం అందిద్దాం' నినాదంతో అవగాహన

మహాముత్తారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



పోషణపక్ష కార్యక్రమంలో భాగంగా 'స్క్రీన్ తగ్గిద్దాం..ఆరోగ్యకరమైన చాల్యం అందిద్దాం' అనే నినాదంతో 'స్క్రీన్ టైం తగ్గించడంలో తల్లిదండ్రులు సమాజం యొక్క పాత్ర' అనే అవగాహన కార్యక్రమాన్ని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఐసిడిఎస్ ఈడి అధికారి నిహారిక కథల పుస్తకం ఆధారంగా పిల్లల మానసిక భావోద్వేగ స్థాయిని పరీక్షించి, తల్లులకు అధిక స్క్రీన్ టైం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అధిక స్క్రీన్ టైం పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, దీన్ని తగ్గించి ఆరోగ్యకరమైన ఆటలు ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు మార్గదర్శకులుగా ఉండాలని, తల్లిదండ్రులు, సమాజం కలిసి ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లు అలవర్చి, చిన్నారుల్లో సమతుల్య జీవనశైలిని పెంపొందించాలని అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచడమే లక్ష్యమని చెప్పారు. స్కూల్ టీచర్ బుచ్చిరాములు, వోఓఏ అంగన్వాడి టీచర్ సరిత, ఆయా అలీమ, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సింగపూర్‌లో ఉపాధి పనులు ప్రారంభం

మహాముత్తారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల పరిధిలోని నర్సింగపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ ఎన్నం సునీత నరేష్ ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి ఆమె మాట్లాడారు. అర్హులందరూ వినియోగించుకోవాలి: జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామంలోని కూలీలకు స్థానికంగానే పని దొరికేలా చూడటమే ఈ పథకం ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. వేసవి కాలంలో ఉపాధి పనులు గ్రామస్థులకు ఆర్థికంగా ఎంతో ఆసరాగా ఉంటాయని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వాడుకోవాలని సూచించారు. వసతుల కల్పన: పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఎండల దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. స్థానిక వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడిచెర్ల హనుమాన్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభం..

మల్హర్‌రావు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ బండి స్వామి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఎండలు తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామ ప్రజల మరియు ప్రయాణికుల సౌకర్యార్థం చల్లటి తాగునీటిని అందించడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పది మంది దాహం తీరినప్పుడు లభించే తృప్తి వేల రూపాయిల సంపద కంటే గొప్పది అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డ్ సభ్యులు దేవేంద్ర, శ్యామల, సారయ్య, తిర్రి అశోక్, పర్వాన్ బేగం, కామ బాబు, కొత్త గొల్ల వనమ్మ, తిరుపతిరావు , మేనం సంగీత, పమ్మిడి నిరంజన్ రావు, చల్ల మహేందర్, ఇందారపు చంద్రయ్య, రాజేశ్వరి మరియు కేసారపు చంద్రయ్య, గంగయ్య మేనం రాకేష్, సది సడవలి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో విద్యార్థులకు మెరుగైన బోధన

### -మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు

మల్హర్‌రావు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్లలోని మండల ప్రజా పరిషత్ ఎస్సీ కాలనీ పాఠశాలలో రానున్న విద్యా సంవత్సరానికి అన్ని హంగులతో ముస్తాబైన డిజిటల్ తరగతి గదిని బుధవారం మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో సాంకేతికత విద్యార్థుల కు మరింత నాణ్యత మైన విద్యను అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ తరగతి గది తో పాటు లైబ్రరీ, ప్లే మెటీరియల్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, వెల్ ఫర్నిష్డ్ క్లాస్ రూమ్స్ నాణ్యమైన బోధన ,వినూత్న కార్యక్రమాలు అన్నిటిలో ముందుంటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో అత్యధిక విద్యార్థులను పాఠశాలలో చేర్పించి సహకరించవలసిందిగా తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, ఏపిపిసి చైర్మన్ సరిత, సిఆర్పి సమత, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్,సురేష్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల పంజా..!

### -350 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

### -30 లీటర్ల గుడుంబా స్వాధీనం

### -ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు

పలిమెల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండల పరిధిలోని సర్వాయిపేట గ్రామంలో గుడుంబా మాఫియాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో పలిమెల పోలీసులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించి భారీగా నిల్వలను ధ్వంసం చేశారు. చాకచక్యంగా సమాచారం సేకరించిన పోలీసులు సర్వాయిపేట పరిసర ప్రాంతాల్లోని అనుమానిత స్థావరాలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 350 లీటర్ల బెల్లం పానకాన్ని పోలీసులు కనుగొన్నారు. దానిని అక్కడికక్కడే ఒంపివేసి నాశనం చేశారు. అలాగే విక్రయానికి సిద్ధంగా ఉంచిన 30 లీటర్ల నాటు సారాను (గుడుంబా) స్వాధీనం చేసుకున్నారు.

**-ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు....**

ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు కుమ్మరి ప్రవీణ్ (33), తండ్రి అంకయ్య, గ్రామము సర్వాయిపేట, బౌతు రామయ్య (49), తండ్రి బక్కయ్య, గ్రామము సర్వాయిపేట కు చెందిన ఇద్దరు వ్యక్తుల పై పోలీసులు కేసు నమోదు చేశారు.

**-వదిలిపెట్టే ప్రసక్తే లేదు.....**

గుడుంబా తయారీదారులపై పలిమెల పోలీసులు 'ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే గుడుంబా రక్కసిని అరికట్టేందుకు నిరంతరం దాడులు నిర్వహిస్తాం. అక్రమ కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలి' అని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### సర్పంచ్ కాటం వెంకటేశం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం తెలిపారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్, ఆకుల భవాని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు, ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అను భవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి



అల్పాహారంతో పాటు పాలు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరగా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతమ్ రెడ్డి, వార్డు సభ్యులు నరసింహ, హరీష్ రెడ్డి, ప్రశాంత్, తెల్సూరి నరసింహ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తాటి చంద్రమౌళి, గ్రామస్తులు నీలకంఠం లింగస్వామి, నీలకంఠ నరేష్, చేకూరి గణేష్, ఆవుల రాము యాదవ్, ఏర్పుల నరసింహ, గుండెబోయిన నరసింహ, తిమ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్

### ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులు.



**మంగపేట ఏప్రిల్22, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బందెల లక్ష్మీ ఈమె ఆరోగ్యం బాగోలేక ఇటీవలే చని పోయింది. చాలా బీద కుటుంబం ఎవరు లేరు ఈమె కొడుకు యాక్సిడెంట్ లో చనిపోయాడు కోడలు బయట పని చేస్తూ పిల్లలను ఈమెను చూసు కుంటుంది కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేదు ఈమె దహణ సంస్కారాలు చేయడానికి కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు వాట్సాప్ గ్రూపులలో ఈ విషయాన్ని పోస్ట్ చేశారు ఆ వాట్సప్ గ్రూపులలో ఉన్న వారు కొంతమంది దాతల సహకారం తో ఈ రోజు కర్మలు ఉండటంతో వీరికి దాతల దగ్గర నుంచి సేకరించిన రూపాయలు 22500 బాధిత కుటుంబానికి అందచేశారు. జరిగింది ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఈ విషయం గురించే కాకుండా ఎవరికైనా ఆపద ఉంది అని జ్వాలా ట్రస్ట్ దృష్టికి వస్తే కచ్చితంగా మా జ్వాలా ట్రస్ట్ దాతల సహకారం తో సహాయం అందిస్తుందని ఇప్పటి వరకు ప్రతీ ఒక్క కార్యక్రమానికి సహాయం అందించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా మా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ తరుపున నా తరుపున పాదాభివందనం తెలియజేస్తున్నాం అంతేకాకుండా సహాయం అని అడిగిన వారికి మీకు తోచినంత సహాయం అందించాలని మనం చేసే సహాయం ఆ దేవుడు మనకు తిరిగి ఏదోఒక రూపంలో తిరిగి ఇస్తాడు మనం చేసే చిన్న సహాయం వారికి అది చాలా పెద్దదని చెప్పారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, గౌరవ సలహాదారులు సోమేపల్లి భార్గవ్ చౌదరి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు...

## న్యాయవాదుల సంక్షేమానికి కృషి

### బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు

**హుజూర్ నగర్ క్రైం,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీ తో తనను బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలిపించిన న్యాయవాదుల సంక్షేమానికి తన శాయశక్తులా కృషి చేస్తానని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం తను ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా బుధవారం కోర్టు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుగా ఉన్న హుజూర్ నగర్ కు ఇప్పటికే అదనంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జిల్లా జడ్జి కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మంజూరీ చేయించడంలో అప్పటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సాముల రాంరెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి పరిచారని తద్వారా ఇక్కడి న్యాయవాదులకు



వృత్తిపరమైన పని దొరికిందని ఆయన వివరించారు. అలాగే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో సాముల రాంరెడ్డి మరొక రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను కూడా మంజూరి చేయించారని వారిద్దరి ఆశీస్సులతో, సహాయ సహకారాలతో వాటిని ప్రారంభించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. శిథిలావస్థలో ఉండి కూలిపోయిన పాత కోర్టు భవన స్థానంలో 3 కోట్ల 30 లక్షల రూపాయలతో అధునాతనమైన కోర్టు భవనాన్ని నిర్మించిన ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సాముల రాంరెడ్డి కి దక్కిందన్నారు. అంతే కాకుండా 8 కోర్టులకు సరిపోను న్యాయస్థాన భవన సముదాయం, న్యాయమూర్తుల నివాస సముదాయాల కొరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 4 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించటం సంతోషదాయకమన్నారు. వారి ఇరువురి ఆశీస్సులతో వారి సహాయ సహకారాలతో త్వరలోనే నూతన నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని ఆయన వివరించారు. న్యాయవాదుల వృత్తిపరమైన, వ్యక్తిగతమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాననీ, న్యాయమూర్తులు, న్యాయవాదులకు మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా తను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రజా పాలన

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ప్రజా పాలన సందర్భం గా గత మూడు రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వంట గదులను శుభ్రం చేసి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే విద్యార్థినులకు వ్యాసరచన వక్తృత పోటీలు, స్పెల్ బి, క్విజ్, పాటల పోటీలు నిర్వహించారు. బుధవారం పాఠశాలను ఇడియస్ అండ్ ఎల్ డి వై శ్రీనివాస్ రెడ్డి సంద ర్శించి పాఠశాలలో నిర్వహించి న ప్రజా పాలన పురోగతి కార్యక్రమా లను పరిశీలించారు. ఈ కార్యక్ర మం లో ప్రిన్సిపల్ రెహానా బేగం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఖర్గే వ్యాఖ్యలపై భాజపా నిరసన

**ముస్తాబాద్ ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ప్రధాని మోడిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మండల భాజపా నాయకులు మండల కేంద్రము లో బుధవారం పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారాపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు ఎన్నికల సందర్భంగా మోడీని ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించారని అన్నారు.దేశ ప్రజల మద్దతుతో మూడవ సారి ప్రధానిగా ఎన్నికైన నాయకుడిని విమర్శించడం సరికాదని అన్నారు. ఖర్గే వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోని, క్షమాపణ చెప్పాలని,లేని యెడల దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, చిటినేని శ్రీనివాస్ రావు,చికోటి మహేష్,దీటి సత్తయ్య,పున్నం అనిల్,ఒరుగంటి సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## రహదారులన్నీ సిసి రహదారులుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### జంపాల ప్రభాకర్ సర్పంచ్ మచ్చాపూర్

**గోవిందరావుపేట్ ప్రభాతవార్త** ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులన్నీ



సీసీ రహదారులుగా మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,మచ్చాపూర్ సర్పంచ్ జంపాల ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో పలు సిసి రహదారుల నిర్మాణాన్ని సర్పంచ్ ప్రభాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో గ్రామానికి 35 లక్షల వ్యయంతో గ్రామంలోని ఏడు అంతర్గత రహదారులను సిసి రహదారులుగా మార్చడం జరుగుతుందని అన్నారు. రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో ప్రజలు మంచి నాణ్యతతో నిర్మించుకునే విధంగా చొరవ చూపాలని అన్నారు. గ్రామంలో ప్రతి రహదారి సిసి రహదారిగా మార్చాలన్నదే లక్ష్యమని క్రమక్రమంగా ఆ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తార, ఉట్ల మోహన్ , గ్రామస్తులు మోతుకూరి రాజేశ్వర్ వేములపల్లి కృష్ణస్వామి మండ దేవక్క కుమ్మరి కుంట్ల ఓదెలు కుమ్మరి కుంట్ల రాజన్న చాగంటి సంపత్ లతో పాటు పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

### సర్పంచ్ లావుడియా జోగనాయక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లావుడియా జోగానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగనాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ రైతు ప్రభుత్వం చేస్తున్న సేవలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. తాము పండించిన ధాన్యాన్ని మండల కేంద్రంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించి పిఎసిఎస్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇతర కేంద్రాల్లో అమ్మితే ఆ లాభాలు వాటాలుగా పంచుకుంటారని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో ధన్యాన్ని విక్రయిస్తే ఆ లాభం రైతులందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జెట్టి సోమయ్య, కనతల నాగేంద్రం, చిన్న లక్ష్మణ్, ఏసుగుల రమేష్, వార్డు సభ్యులు జంపాల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్లు సుధాకర్ ఏడుకొండలు రామిడి సత్తిరెడ్డి పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.